




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 2 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 226 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### హైదరాబాద్‌లో
## కాంగ్రెస్‌కు భారీ షాక్..
గులాబీ గూటికి చేరుకున్న ముద్దగోని రామ్మోహన్ గౌడ్



12లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ దళారీ రాజ్యమే..




**ఖమ్మం, నవంబర్ 1 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ తెలంగాణలో దళారీ రాజ్యమే వస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరణి తీసివేస్తమని రాహుల్ గాంధీకి కూడా మాట్లాడుతున్నడు. రాహుల్ గాంధీకి ఎద్దు ఎరుకనా.. ఎవుసరం ఎరుకనా? ఎన్నడన్న నాగలి పట్టిండా? రైతుల బాధలు తెలుసా? ఇక్కడ ఎవడో సన్నాసి రాసిస్తే తెల్వక అజ్ఞానంతో మాట్లాడుతున్నడు. ధరణి బంద్ అయితే.. దానికి ప్రత్యామ్నాయం ఏం వస్తుంది? మళ్లీ వీఆర్వోలేనా ? మళ్లీ పహాణీ నకల్లేనా? మళ్లీ ఎమ్మార్వో కార్యాలయం.. వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుడేనా? అన్న నా పేరు ఎక్కియ్యంటే.. మళ్లీ లావ్ పాంచ్ హజార్ అంటారు. మళ్లీ అదే రావాలా? మీ అధికారం ఉండాలా? మీ అధికారాన్ని తీసివేసుకుంటారా..? అంటూ ప్రశ్నించారు.

'మీ ఓటు అంటే మామూలు విషయం కాదు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ దళారీల రాజ్యం వస్తుంది. పైరవీకారుల చుట్టూ తిప్పే రాజ్యం వస్తుంది. భూమిపై పెత్తనం ప్రభుత్వానికి వెళ్తుంది. బీఆర్ఎస్‌కు, సండ్ర వెంకటవీరయ్యకు ఓటు వేస్తే మీ భూమిపై పెత్తనం ఉండాలా? పోవన్నా..? ఎక్కడ మారుమూల పల్లెలో అడిగితే ధరణి ఉండాలని చెబుతున్నారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతున్నడు.. కేసీఆర్ ప్రజలు కట్టే అమూల్యమైన పన్నుల డబ్బులను రైతుబంధు అని రైతులకు పంచి దుబార చేస్తున్నడని మాట్లాడుతున్నడు. రైతుబంధు ఉండాలా వద్దా? మరి దుబారా అనేటాయనను ఏం చేయాలి? దాని అర్థమేంది. కాంగ్రెస్ మీకు హింట్ వస్తుంది. గొడ్డలి భుజం మీదున్నది. బట్టకప్పారు గంతే.. ఒక్క దెబ్బతో కాంగ్రెస్ గెలిస్తే.. రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జై భీమ్..

మిగతా 2లో..



# బీసీ సీట్లను రేవంత్‌రెడ్డి అమ్ముకున్నడు

## మంత్రి పొన్నాల లక్ష్మయ్య

**హైదరాబాద్, నవంబర్ 1 (అక్షరం న్యూస్)**

బీసీలను ముంచింది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో సీనియర్ నేత దాసోజు శ్రవణ్, నందికంటి శ్రీధర్‌తో కలిసి ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను మోసం చేయడమే కాకుండా బీసీలు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల సీట్లను రేవంత్‌రెడ్డి అమ్ముకున్నాడని విమర్శించారు.వీహెచ్, అంజన్‌కుమార్, నందికంటి శ్రీధర్, ఎర్ర శేఖర్, సుజాతతో పాటు పలువురు బీసీ నేతలకు టికెట్ల ఇవ్వకుండా.. తన వర్గానికే ఇప్పించుకున్నారని మండిపడ్డారు. టికెట్లనే అమ్ముకున్న వారు బీసీల ప్రయోజనాలను ఎలా కాపాడుతారని ప్రశ్నించారు. కులగణన, కేంద్రంలో బీసీ మంత్రిత్వపై బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడంతో పాటు ఎంపీలు పార్లమెంట్ ఉభయసభల్లో డిమాండ్ చేసిన విషయాన్ని నేతలు గుర్తు చేశారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీ ఏనాడైనా పార్లమెంట్‌లో బీసీ డిమాండ్లపై స్పందించారా? అంటూ నిలదీశారు.

సీట్లను ఇవ్వని కాంగ్రెస్ పార్టీ రేపు బీసీ రిజర్వేషన్లను చేస్తామంటే నమ్మేదెవరు? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ 20 మంది బీసీలకు టికెట్స్ ఇస్తే.. 40 మంది రెడ్డి సామాజిక వర్గాకే ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పొద్దున చేరిక వారికి సాయంత్రం టికెట్లు ఇచ్చిందని విమర్శలు గుప్పించారు. ఒక్కరోజులో టికెట్లు పొందిన వారి పేరుపై ఏం సర్వేలు చేశారంటూ ధ్వజమెత్తారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తుంగలోకి తొక్కి ఒకే కుటుంబానికి రెండు సీట్లు ఇచ్చారని విమర్శలు గుప్పించారు.



## సైనికుల్లా పని చేసి
# బీఆర్ఎస్‌ని గెలిపించాలి

## బీ వినోద్‌కుమార్

**రాజన్న సిరిసిల్ల, నవంబర్1 (అక్షరం న్యూస్)**

సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎడారిగా ఉన్న గంభీరావుపేట మండలం.. ప్రస్తుతం సస్యశ్యామలంగా మారిందని గుర్తు చేశారు. విదేశాల్లో ఉన్నత విద్యనందించేందుకు విద్యార్థులకు రూ.20లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఉండాలనే సంకల్పంతో ప్రతి జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రతి సంవత్సరం పదివేల మంది వైద్యులు రాష్ట్రానికి అందుబాటులోకి వస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు 500 పడకలు ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయని, భవిష్యత్తులో వైద్యపరంగా ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఎక్కడికక్కడే వైద్యసేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు.ఆసరా పథకం కింద ఇచ్చే పెన్షన్ల నగదును సీఎం కేసీఆర్ పెంచారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు పెంచనున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విభిన్న కోణంలో ఆలోచించి.. విశ్లేషించి సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా మారి రాష్ట్ర ప్రభుత్వ పనులను ప్రజలకు వివరించి.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## జీఎస్టీ వసూళ్లు
# 1.72 లక్షల కోట్లు

12లో




## రేవంత్ దృష్టిలో సోనియాగాంధీ అప్పుడు బలిదేవత..
# ఇప్పుడు కాళికామాత

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

12లో



## ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి.

కీలక విషయాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ శ్వేత



12లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ దళారీ రాజ్యమే..

కరెంటు కాటకలుస్తుంది' అంటూ హెచ్చరించారు.

వాళ్లకే ఓటేస్తానంటే నేనేం చేయలేను..

'మళ్లీ రెవెన్యూ రికార్డులు, వకీళ్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. వాళ్లు ఓపెన్‌గా చెబుతున్నారు. వాళ్లు అంతచెప్పంగా ఓటు వేస్తామంటే నేను చేయగలిగేది ఏం లేదు. మీ ఇష్టం. మీరే ఆలోచన చేయాలి. ఆ ప్రమాదం కొనితెచ్చుకుందామా? దుష్ట దుర్మార్గ కాంగ్రెస్‌ను తెచ్చుకొని పైరవీకారుల రాజ్యాన్ని తెచ్చుకొని మన భూములపై పెత్తనాన్ని పోగొట్టుకుందామా? ఆలోచన చేయాల్సింది మీరు. గ్రామాలకు వెళ్లిన తర్వాత కేసీఆర్ ఇలా చెప్పిండు.. ఇది నిజమా? అబద్ధామా? అని ప్రతి ఒక్కరితో చర్చ చేయాలి. అప్పుడు ప్రజాస్వామ్యంలో పరిపుష్ఠి. అప్పుడు విజయం వస్తుంది.. గెలుస్తాం. వెంసూర్ మండలానికి నేను వచ్చాను. ఒకప్పుడు రైతులు ఘోరంగా ఏడ్చేది' అంటూ గుర్తు చేశారు సీఎం కేసీఆర్.

రైతులు కన్నీళ్లు పెట్టుకున్నరు..

'అదే మండలంలో పుట్టిన మన ఖమ్మం జిల్లా పార్ధసారథిరెడ్డి చాలా పాఠశాలలు, జూనియర్ కళాశాల, లైబ్రరీ కట్టించారు. ఎంతో మంది పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చారు. తాను సంపాదించుకున్నా పేరు ప్రతిష్ఠలు వచ్చినా తన కన్న భూమిని, మాతృభూమిని వదిలిపెట్టకుండా ప్రేమతో పార్ధసారథిరెడ్డి పని చేస్తున్నారు. నేను వచ్చిన రోజు వేంసూర్ లిఫ్టుల వద్ద ఏడ్చారు. సార్ కాలువ నాలుగు మామిడి చెట్లు ఉన్నయ్.. సాగర్ కాలువ నుంచి నీళ్లు తీసుకుంటే.. మోటార్లు కోసి కాలువలో పడేస్తున్నరు బెదిరించి వెళ్లండి అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇవాళ బ్రహ్మాండంగా చెరువులు నింపుకుంటున్నాం. సండ్ర వెంకటవీరయ్య నాతో పోరాడి.. కాలువలు తవ్వించారు. చెరువు నింపడంతో వెంసూర్ మండలం కూడా పచ్చబడ్డది' అన్నారు.

ఓటు సన్నాసికి వేస్తున్నామా..? సరైన వ్యక్తికి వేస్తున్నామా..? ఆలోచించాలి : సీఎం కేసీఆర్

ఎన్నికల్లో ఓటును అలవోకగా వేయొద్దు.. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇల్లందు చాలా ఉద్యమాలు జరిగిన ప్రాంతం.. చాలా చైతన్యం ఉండే ప్రాంతం.. పోరాటాల పురిటిగడ్డ అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున హరిప్రియ ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ తరపున ఎవరో ఒకరు నిలబడుతారు. నవంబర్ 30న ఎన్నికలు జరిగేది ఖాయం.. డిసెంబర్ 3న ఎవరో ఒకరు గెలిచేది ఖాయం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గుడస్తుంది. రాజకీయ పరిణితి, ప్రజాస్వామి పరిణితి రావాల్సిన అసవరం ఉంది. ఇది గంభీరమైన సమస్య. ఒక ఒరవడిలో కొట్టుకుపోకుండా, పైసలకు, ప్రలోభాలకు ఓటు వేయొద్దు. మీరు ఆలోచించి చైతన్యంతో నిజమేదో ఆలోచించి ఓటు వేయాలి. ఎన్నికల్లో ప్రజలు గెలిచే స్థితి రానంత వరకు ఈ దేశం ఇలానే ఉంటదని కేసీఆర్ అన్నారు.

మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు..

మీలో ఒకడిగా, కొట్లాడి తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను.. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ఏదీ..? చరిత్ర ఏందీ..? దృక్పథం ఏంది..? ప్రజల గురించి ఏం ఆలోచిస్తుంది ఆ పార్టీ అని తెలుసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఎమ్మెల్యేల ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడతుంది. మంచి ప్రభుత్వం గెలిస్తే మంచి పనులు జరుగుతాయి. చెడు ప్రభుత్వం గెలిస్తే చెడ్డ పనులు జరుగుతాయి. కాంగ్రెస్, టీడీపీ పాలన చరిత్ర మీకు తెలుసు. అందరి చరిత్రలు మీ చేతిలో ఉన్నాయి. వ్యవహారశైలి, నడకలు, వారు అవలంభించిన పద్దతులు మీ ముందున్నాయి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. స్థిరంగా ఆలోచించాలి. ఏం చేస్తే లాభం జరుగుతదో ఆ దారి పట్టాలి. అదే ప్రజాస్వామ్యానికి దారి. ఓటును అలవోకగా వేయొద్దు. తమాషా కోసం వేయొద్దు. కారణం ఏందంటే ఈ దేశంలో ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే. హైదరాబాద్‌లో మేం పని చేస్తున్నామంటే అది మీరు ధారపోసిన శక్తే. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు. ఓటు వేసే ముందు నిజమైన పంథా ఎంచుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

ఓటు సన్నాసికి వేస్తున్నామా..? సరైన వ్యక్తికి వేస్తున్నామా..?

మన అమూల్యమైన ఓటు సన్నాసికి వేస్తున్నామా..? సరైన వ్యక్తికి వేస్తున్నామా..? అని ఆలోచన చేయకపసోతే మనమే ఓడిపోతాం అని కేసీఆర్ అన్నారు. మన బతుకులను ఎవరు మార్చలేరు. ఈ విషయాలను మీరు ఆలోచన చేయాలి. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు జరిగాయి మీకు తెలుసు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది పది.. చేసింది వంద. దళితబంధు పెట్టమని ఎవరూ చెప్పలేదు. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పలేదు. రైతుబంధు, రైతుబీమా కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు.. కానీ చేసుకుంటూ పోయాం అని కేసీఆర్ పేర్కొన్నారు.


బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ.. తెలంగాణ ప్రజల హక్కుల కోసమే పోరాడే పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. ఇల్లందు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మాకు ఢిల్లీలో బాసులు లేరు.. మాకు బాసులు ఎవరైనా ఉన్నారంటే అది మీరే తప్ప ఇంకెవరు లేరు అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీరు ఏ ఆదేశం ఇస్తే, మీకు ఏది అవసరం ఉంటే దానికే తలవంచుతాం తప్ప మా బాసులు ఢిల్లీలో లేరు. ఇక్కడ వేరే ఏ పార్టీ గెలిచినా వారి కట్కలు ఢిల్లీలో ఉంటాయి. స్విచ్ అక్కడ వేస్తేనే ఇక్కడ బల్బులు వెలుగుతాయి. వీళ్ల చేతుల ఏం ఉండదు. అందుకోసం మంచి చెడు గుర్తించాలి. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష. చదువుకున్న విద్యావంతురాలైన హరిప్రియా నాయక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గిరిజన ప్రాంతంలో ఇంత పెద్ద సభలు జరగవు. ఇంత మంది వచ్చారంటేనే పెద్ద మెజార్టీతో గెలిచారని అర్థమవుతుంది. తప్పకుండా విజయం మనదే అనే విశ్వాసం కలుగుతుంది. మానవీయ కోణంలో ఆలోచించే మంచి విద్యావంతులరాలైన హరిప్రియను భారీ మెజార్టీతో గెలిపించాలి అని కేసీఆర్ కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు, రైతుల గురించి ఆలోచించలేదు అని కేసీఆర్ తెలిపారు. అందుకే పార్టీల వైఖరి, దృక్పథం గురించి ఆలోచించాలి. వైద్య విధానం, విద్యా విధానం మన కండ్ల ముందుంది. ఇంతకు ముందు ప్రయివేటు దవాఖానాల్లో ఇష్టమొచ్చినట్లు ఆపరేషన్లు చేసి దోపిడీ జరిగేది. అమ్మ ఒడి వాహనాలు వస్తున్నాయి. కేసీఆర్ కిట్ అమలు చేసిన తర్వాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయని కేసీఆర్ తెలిపారు.

తెలంగాణలో అన్ని వర్గాలకు రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టుకున్నాం అని కేసీఆర్ పేర్కొన్నారు. గురుకులాల్లో చదివిన పిల్లలు బ్రహ్మాండమైన ర్యాంకులు తెస్తున్నారు. ఆల్ ఇండియా లెవల్ నీట్ పరీక్షలో కూడా ఉత్తీర్ణులు అవుతున్నారు. ఎంబీబీఎస్ సీట్లు కొడుతున్నారు. ఇంజినీర్లు, డాక్టర్లు అవుతున్నారు. గతంలో ఈ గురుకులాలు ఎందుకు లేవు. గురుకులాలను కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నాం. సీతారామా ప్రాజెక్టుల త్వరలోనే పూర్తవుతుంది. మన దరిద్రం కూడా పోతది. ఎత్తులో ఉన్న మండలాలకు లిఫ్ట్ పెట్టి నీళ్లిస్తాం అని కేసీఆర్ తెలిపారు.

గిరిజన సోదరులను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు అని సీఎం ధ్వజమెత్తారు. మా తండాల్లో మా రాజ్యం కావాలని పోరాడారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేశాం. గిరిజనులకే అధికారం వచ్చింది. అభివృద్ధి చేసుకుంటున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో మనిషి చనిపోతే జాగ లేక గుట్టల మీద కాలబెట్టే రోజులు ఉండే. ఇవాళ వైకుంఠధామాలు ఏర్పాటు చేశాం. ప్రజల కనీస అవసరాలు గుర్తించి చేసిన వారెవరో.. చేయని వారెవరో, ప్రజలను వారి ఖర్మకు వారిని వదిలేసిన వారు ఎవరో గుర్తించి ఓటు వేయాలి అని కేసీఆర్ సూచించారు.



# ఓటు కోసం 10.42 లక్షల దరఖాస్తులు

## కొత్త ఓటుహక్కుకు ముగిసిన దరఖాస్తు గడువు
## 10 కల్లా పరిశీలన, సిద్ధం కానున్న ఓటరు జాబితా

హైదరాబాద్, నవంబర్ 1

సాధారణ ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ఓటు హక్కు కోసం 10.42 లక్షలు దరఖాస్తులు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అక్టోబర్ 9 నుంచి 31వ తేదీ వరకు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన, ఈ నెల 10 కల్లా ఓటరు జాబితాను తయారు చేయనున్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా సవరణ చేసి అక్టోబర్ 4న జాబితాను ప్రచురించింది. తెలంగాణలో మొత్తం 3.17 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. తాజాగా ఓటు హక్కు కోసం 10.42 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

కొత్తగా ఓటు హక్కు పొందిన వారందరికీ ఎన్నికల సంఘం ఉచితంగా ఓటరు కార్డును అందించనున్నది. అర్హులైన ఓటర్లకు పోస్టు ద్వారా ఓటరు కార్డును పంపించనున్నది. దీంతోపాటు ఓటరు కార్డు డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఓటరు కార్డును డిజి లాకర్‌లోనూ భద్రపర్చుకునే అవకాశాన్ని సైతం కల్పించారు. ప్రింట్ తీసుకునే వెసులుబాటు కూడా ఉన్నది. ఓటరు కార్డు డౌన్‌లోడ్ చేసుకునే సందర్భంలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఓటరు జాబితాలోని పోలింగ్ స్టేషన్, సీరియల్ నంబర్, పోలింగ్ తేదీ వాటితో క్యూఆర్ కోడ్‌ను ముద్రించి ఇస్తారు.

%ఫ్ట్రజూం://ఒశీవతీజూశీతీఞ్రీ.వఎఱ.స్త్రశీఙ. ఱఅ/శ్రీశీస్త్రఱఅ% లేదా %ఫ్ట్రజూం://అజంజూ.ఱఅ% ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటితోపాటు ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు పోర్టల్‌లో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ఓటరు కార్డు నంబర్ లేదా ఫారం రిఫరెన్స్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలి. ఆ తరువాత ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ఓటరు కార్డు ప్రత్యేకతలు ఇవే

కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు కార్డును అకర్షణీయంగా తీర్చిదిద్దింది. బంగారు వర్ణంలో ఉండేలా తయారు చేశారు. ఈ కార్డును పీవీసీ షిట్ పై కలర్ ఫొటోను ముద్రించి ఇస్తున్నారు. ఓటరు కార్డుకు ఐఎస్‌వో గుర్తింపు కూడా లభించింది. 760 మైక్రాన్స్ మందంతో కార్డును తయారు చేశారు. కార్డును




86%శ54శ%0.76 మిల్లి మీటర్ల సైజ్‌లతో ముద్రించారు. ఈ కార్డును ఎన్నికల సంఘం కొత్తగా నమోదు అయ్యేవారికి, చిరునామా మార్చుకున్న వారికి, ఓటరు వివరాలను మార్చుకున్న వారికి ఇంటికే కార్డును పంపిస్తున్నారు.

ఓటరు కార్డు ముందు భాగంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేరు, భారతదేశ రాజముద్ర, ఓటరు కార్డు నంబర్, నంబర్ కింద భాగంలో ఓటరు ఫొటో ఉంటుంది. ఫొటో పక్కన ఓటరు పేరు, తండ్రి లేదా భర్త పేరు, పురుషులు లేదా స్త్రీలు, పుట్టిన తేదీ వివరాలను ముందు భాగంలో నమోదు చేశారు. వెనుక భాగంలో ఓటరు సంతకం, క్యూఆర్ కోడ్, ఓటరు కార్డు నంబర్, చిరునామా, ఓటరు కార్డు జారీ చేసిన తేదీని ముద్రించారు. ఓటరు కార్డుపై హోలో గ్రామ్‌ను ముదిస్తారు. హోలో గ్రామ్‌లో మోషన్ ఎఫెక్ట్, మల్టీ చానల్స్ ఎఫెక్ట్, ట్రూ కలర్ ఎఫెక్ట్, గ్రాడియెంట్ ఎఫెక్ట్స్ ఉంటాయి. మైక్రో సెక్యూరిటీ ఫీచర్స్, ఫోరెన్సిక్ పరంగా నానో సెక్యూరిటీ ఫీచర్స్‌ను ఏర్పాటు చేశారు. హోలో గ్రామ్‌కు సీరియల్ నంబర్ ఉంటుంది.

# చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి : మంత్రి తలసాని

హైదరాబాద్ : గడిచిన పది సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్(%వీఱఅఱర్‌వతీ ఖ్రీఖయిఱఅ%) తెలిపారు. బుధవారం అమీర్‌పేటలోని ఎస్ఆర్టీ, ముస్లిం బస్తీ, బాపూ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాపూ నగర్ వాసులు సంత్ సేవాలాల్ జెండాను మంత్రికి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో సనత్ నగర్ నియోజకవర్గంలోని బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ప్రజల అవసరాలను, ఇబ్బందులను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. బాపూ నగర్‌లో గతంలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, తాము వచ్చిన తర్వాతనే రోడ్ల నిర్మాణం డ్రైనేజీ లైన్ లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అదేవిధంగా బాపూనగర్ వాసుల కోరిక మేరకు ఈఎస్ఐ గ్రేవ్ యార్డ్ వద్ద అవసరమైన స్థలం కేటాయించినట్లు చెప్పారు. ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ప్రేమ, ఆదరాభిమానాలను ఎప్పటికి మరువలేను అన్నారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, నాయకులు అశోక్ యాదవ్, బాపు నగర్ బస్తీ



అధ్యక్షుడు హరి సింగ్, నాయకులు గోపిలాల్ చౌహాన్, బాసా లక్ష్మి, లలితా చౌహాన్, సురేందర్ సింగ్, సుమిత్ సింగ్, ఉత్తమ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లు 1.72 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, నవంబర్ 1: జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. పన్నుల ఎగవేతలు తగ్గుముఖం పట్టడం, పండుగ సీజన్ కూడా తోడవడంతో గత నెల రూ.1.72 లక్షల కోట్ల వస్తు, సేవల పన్ను వసూలైంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో వసూలైన రూ.1.87 లక్షల కోట్ల తర్వాత ఇదే గరిష్ఠం.

ఇక నిరుడు అక్టోబర్ పన్ను వసూళ్ళతో పోలిస్తే 13 శాతం పెరిగినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. సెప్టెంబర్‌లో 1.63 లక్షల కోట్ల మేర వసూలయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సరాసరిగా ఒక్కో నెలలో రూ.1.66 లక్షల కోట్ల స్థాయిలో వసూలైనట్టయింది. ఇదిలావుంటే గత నెల జరిగిన రూ. 1,72,003 కోట్ల వసూళ్లలో రూ. 30,062 కోట్లు సెంట్రల్ జీఎస్టీగా, రూ.38,171 కోట్లు స్టేట్ జీఎస్టీగా, రూ.91,315 కోట్లు ఇంటిగ్రేటెడ్ జీఎస్టీగా, రూ.12,456 కోట్లు సెస్ రూపంలో వచ్చాయి.

# హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్..

హైదరాబాద్ : హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తిరిగి గులాబీ గూటికి చేరుకున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు రామ్మోహన్ గౌడ్ బీఆర్ఎస్‌లోనే ఉండేవారు. అయితే ఆయనకు టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ, కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. రామ్మోహన్ గౌడ్, ఆయన భార్య, కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నలకు గులాబీ కండువా కప్పి మంత్రి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ గౌడ్?తో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. 'రామ్మోహన్ గౌడ్ ఉద్యమకారుడు. మాతో కలిసి పని చేశాడు. సహచరుడిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాను. కష్టకాలంలో పార్టీ కోసం పని చేశాడు. ముక్కు సూటితత్వం ఉన్న మనిషి. రెండు సార్లు టికెట్ ఇచ్చాం, కానీ స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు తోడ్పాటు అందించారు. 11 మంది కార్పొరేటర్లను ఆయనే గెలిపించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి టికెట్ ఆశించి భంగపడ్డారు. రామ్మోహన్ గౌడ్?కు బీఆర్ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యమిస్తుంది. ఆయన వెంట వచ్చే కార్యకర్తలకు తగిన అవకాశాలు ఉంటాయి. పార్టీ ప్రతినిధిగా నేను ఇక్కడికి వచ్చాను. అందుకు నేనే బాధ్యత తీసుకుంటాను. మన ఇంటి సమస్య మనం పరిష్కరించుకుందాం. కాంగ్రెస్ గెలిచేది లేదు. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతున్నారు. అన్ని సర్వేలు బీఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయి. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా, గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా ప్రజలు ఆలోచిస్తున్నారు' అని మంత్రి అన్నారు.

## రేవంత్ దృష్టిలో సోనియాగాంధీ అప్పుడు బలిదేవత..
# ఇప్పుడు కాళికామాత

కామారెడ్డి: తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ విమర్శల వర్షం కురిపించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు సోనియాగాంధీపై, రాహుల్‌గాంధీపై నోటికొచ్చినట్లు మాట్లాడిన రేవంత్ ఇప్పుడు వాళ్లను పొగుడుతున్నాడని మంత్రి ఎద్దేవా చేశారు.

మంత్రి ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీల ఉన్నప్పుడు సోనియాగాంధీని బలిదేవత అన్నడు. రాహుల్‌గాంధీని ఉత్త పప్పు కాదు, ముద్దపప్పు అన్నడు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీల జొచ్చిండు. కాంగ్రెస్‌లోకి వచ్చినంక బలిదేవత సోనియాగాంధీ రేవంత్‌రెడ్డికి కాలికామాత లెక్క కనపడ్తున్నది. ముద్ద పప్పు రాహుల్‌గాంధీ నిప్పు లెక్క కనపడ్తున్నడు. ఇదిట్టుంటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దొరలకు, ప్రజలకు మధ్య పోరాటం అని రాహుల్‌గాంధీ అంటున్నడు. రాహుల్‌గాంధీ చెప్పింది నిజమే. ఇక్కడ ఢిల్లీ దొరలకు, తెలంగాణ ప్రజలకు మధ్య పోరాటం జరుగుతున్నది' అని మంత్రి వ్యాఖ్యానించారు.

'రాహుల్‌గాంధీ లీడర్ కాదు, రీడర్. ఏదీ రాసిస్తే అది సదువుతడు, పోతడు. ఆయనకు తెలియని విషయం ఏందంటే ఢిల్లీ దొరలతో పోరాటం తెలంగాణ ప్రజలకు కొత్తకాదు. ప్రత్యేక రాష్ట్రం కోసం 58 ఏళ్లు తెలంగాణ ప్రజలు ఢిల్లీతో పోరాడింద్రు. రగులుతున్న తెలంగాణ ఉద్యమంపై అడుగడుగునా నీళు పోసింది రాహుల్‌గాంధీ నాయినమ్మ ఇందిరాగాంధీనే. దేశంలో ఎమర్జెన్సీ విధించిన నియంత కూడా రాహుల్‌గాంధీ నాయనమ్మనే. తెలంగాణ ఉద్యమ సమయంలో వందల మందిని బలితీసుకున్నది రాహుల్‌గాంధీ తల్లి సోనియమ్మ. నాడు రాహుల్‌గాంధీ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ఇప్పుడు నరేంద్రమోదీ వరకు సుదీర్ఘంగా తెలంగాణ ప్రజలు ఢిల్లీ దొరల మీద కొట్లాడుతనే ఉన్నరు' అని మంత్రి కేటీఆర్ చెప్పారు.

# ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి.

సిద్దిపేట : మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ పై కత్తితో దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ శ్వేత మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఈ నెల 30రోజున సూరంపల్లిలో కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడి జరిగిందని, ప్రజల ఆగ్రహంతో ఎంపీపై కత్తితో దాడి చేసిన వ్యక్తి పై దాడి చేశారని, అతడు గాంధీ దవాఖానలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. ఈ కేసులో అన్నీ ఆధారాలు సేకరించాం. దాడి చేసిన వ్యక్తి పలు న్యూస్ ఛానల్స్ రిపోర్టర్‌గా పనిచేశాడు. వారం రోజుల క్రితం నిందితుడు ప్రణాళిక ప్రకారం కత్తిని కొనుగోలు చేశాడని వివరించారు. నిందుతుడిని బుధవారం కోర్టు ముందు హాజరు పరచగా జడ్జి 14రోజుల రిమాండ్ విధించారని పేర్కొన్నారు. నిందుతునికి ఎవరైనా సహకారం ఉందా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి నిందుతుడు రాజు ఎవరి సహకారం తీసుకోలేదని, అతడు ఒక్కడు మాత్రమే నేరంలో పాల్గొన్నట్లు తెలిపారు. నిందుతుడు సెన్సేషన్ క్రియేట్ చేయడానికే దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని సీపీ చెప్పారు.

# రవాణా శాఖ ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు

హైదరాబాద్ : రవాణా శాఖ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధి నిర్వహణ నుంచి మినహాయింపునిచ్చింది ప్రభుత్వం. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చే శాఖ కూడా అవడంతో రిలాక్సేషన్ ఇచ్చినట్లు తెలిపారు.

## ఆపదలో అపన్న "హస్తం"

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకున్ని ఆసుపత్రికి తరలించిన ప్రణవ్



**కరీంనగర్ బ్యూరో హుజురాబాద్/ నవంబర్ 01 (అక్షరం న్యూస్):**
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకున్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అంబులెన్స్ లో తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. కేశవపట్నం మండల కేంద్రానికి చెందిన రాజు అనే చిరు వ్యాపారి తన ద్విచక్ర వాహనంపై హుజూరాబాద్ కు తన పనినిమిత్తం వచ్చి తిరిగి వెళ్తుండగా మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి వాహనం ఢీకొని గాయపాలయ్యాడు. అటు వైపుగా వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ రోడ్డు పక్కన ఆపి క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. 108 వాహనంలోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషన్ తుమ్మ రాజేందర్రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలందించాలని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వొడితల ప్రణవ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్ 1 (అక్షరం న్యూస్):**
ఇల్లందకుంట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు రాములు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .మృతి గల కారణాలనుకుటుంబ సభ్యులను అడిగి తెలుకొని, మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ పసునూరి మధుసూదన్



**కొడకండ్ల, నవంబర్01(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నేత కార్మికుడు వెంగల్ దాస్ శ్రీనివాస్ కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందగా బుధవారం రోజున సర్పంచ్ పసునూరి మధుసూదన్ (కొడకండ్ల మండల పద్మశాలి అధ్యక్షుడు) వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటా బియ్యం అందించారు. అదేవిధంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు సర్పంచ్ ఈ విషయాన్నీ ఇదివరకే తెలియపరిచగా మంత్రి ఆదుకుంటామని తెలిపారని అన్నారు.

## డబల్ బెడ్రూం ఇచ్చి ఆదుకున్న సీఎం కేసీఆర్,మంత్రి దయాకర్ రావు కు జీవితాంతం రుణపడి ఉంటాం



**కొడకండ్ల,నవంబర్01(అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన డబల్ బెడ్రూం పథకం పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల పట్టణంలో గతంలో పంపిణీ చేయగా డబుల్ బెడ్రూం పొందిన మడత జయమ్మ (పద్మశాలి) బుధవారం రోజున మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా కిరాయి కట్టుకోలేని స్థోమతతో కూలిపోయిన చిన్న ఇళ్లలో అంతో ఇంతో కిరాయి ఇచ్చి జీవిస్తున్నానని,నిరుపేద కుటుంబానికి చెందిన నేను కూలీ నాలి చేసుకొని జీవనం సాగిస్తున్న నాకు పెద్ద కొడుకు లాగా ఆసరా పెన్షన్, డబల్ బెడ్రూం ఇచ్చి నా ఆత్మ గౌరవం కాపాడి ఆదుకున్న సీఎం కేసీఆర్ కు,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు నేను,నా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోలేదని,సీఎం కేసీఆర్ పథకాలు గడప గడపకు అందుతున్నాయని ఆయన సంక్షేమ పథకాలే మళ్ళీ ఆయనను గెలిపిస్తాయని అన్నారు.అదేవిధంగా బోదాస్ ధనలక్ష్మి(బండ వడ్డెర),కట్ట పిచ్చయ్య(ఎస్సి),దూదిగాని ఉపేంద్ర(రజక),చాపల పిచ్చమ్మ (ముదిరాజ్),కొలిపాక రమ (కుమ్మరి),ముక్కెర ఉపేంద్ర (మంగలి),భూసాని పుష్పమ్మ (పెరుక)మరియు మిగతా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరంచాపల పిచ్చమ్మ మాట్లాడుతూ గూడు లేక ఇబ్బంది పడుతున్న నాకు డబుల్ బెడ్రూం ఇచ్చిన సీఎం కేసీఆర్ కు,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ధన్యవాదాలని ఇటువంటి ప్రభుత్వాన్ని మునుపెన్నడూ చూడలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇంటింటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించారని ఇలాంటి పేదల బ్రతుకులు అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ మళ్ళీ గెలవాలని పేదల బ్రతుకులల్లో రెట్టింపు ఉత్సాహన్ని నింపాలని కారు గుర్తుకు మనమందరం ఓటు వేసి కేసీఆర్ ను గెలిపించాలని కోరారు.



## కాంగ్రెస్,బిజెపి పార్టీలను నమ్మి మోసపోవద్దు, గోసపడొద్దు.

-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 01/అక్షరం న్యూస్.**
కాంగ్రెస్ తో 60 ఏళ్లు పడ్డ బాధలు మళ్లీ పడోద్దని, ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రెడ్డి అన్నారు.బుధవారం సంగెం మండలం కాపులకనపర్తి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఎంతో కష్టపడి బంగారు తెలంగాణ మార్చుకుందామని ఈ క్రమంలో మరింత సమయం పడుతుందని, కాబట్టి ఈసారి మళ్లీ అవకాశం ప్రజలు బి.ఆర్.ఎస్.పార్టీకి ఇవ్వాలని కోరారు. తెలంగాణ తెచ్చిన పార్టీని బలపరిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణకు బాటలు పడతాయని అన్నారు.పార్టీపై నమ్మకంతో చేరిన వారందరిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.రేపటి నుండి గ్రామాలలో విస్తృతంగా ప్రచారాలు చేపట్టి బి.ఆర్.ఎస్.ప్రభుత్వం చేసిన అభివృద్ధిని,ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీలో చేరిన వారిలో..వేల్పుల రాజేష్,వర్కాల సతీష్,జిట్టా శివ,జన్ను సుమన్,మారేపల్లి రాకేష్, సదిరం భరత్,జన్ను కార్తిక్,బార్ల రాజేష్,సదిరం శశి కుమార్,సదిరం సాగర్,ఎర్ర ప్రవీణ్,కందిక రాజేష్,సదిరం శ్రీను,ఎర్ర సది,సదిరం సమ్మయ్య,తడుగుల బాబు లతో పాటు పలువురు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు కన్వీనర్ కండగట్ల నరహరి, మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,ఎంపిటిసి సుతారి బాలకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు సదిరం రవికుమార్,గ్రామ పార్టీ కార్యదర్శి మర్రి లింగమూర్తి,వార్డు మెంబెర్ చీకటి బిక్షపతి,నల్లతీగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



**సూర్యాపేట/ నేరేడుచర్ల/నవంబర్ 01 (అక్షరం న్యూస్):-**
హుజూర్ నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నేరేడుచర్ల పట్టణంలో బుధవారం నిర్వహించనైనది. యిట్టి సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల , గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పార్టీ క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు . చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి 53 రోజుల తర్వాత విడుదలైన సందర్భంగా హాజరై ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణలో శాసనసభ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయనందున మొక్కవోని ధైర్యంతో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి వారు సూచించిన విధంగా హుజూర్ నగర్ నియోజకవర్గ అసెంబ్లీ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు కట్టుబడి పనిచేయాలని టీడీపీ సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్ అధ్యక్షతన జరిపిన సమావేశంలో ఏక గ్రీవ తీర్మానం చేసినారు. ఇట్టి సమావేశంలో పొనుగోటి జంగారావు , ఇంజమూరి వెంకటయ్య , బెల్లంకొండ రామజోగి , షేక్ అలీ , నేలపట్ల అంజయ్య గౌడ్ , పాతకోటి లింగారెడ్డి , పోలగాని సురేష్ గౌడ్ , పచ్చిపాల వెంకన్న యాదవ్ , తిరుమలగిరి గోవింద్ , రావిరాల లింగయ్య , కొనక?ంచి సైదులు , నెమ్మాది సుందరయ్య, వెంకట్రామ్ నాయక్ , బొగ్గవరపు వీరభద్రరావు , బొమ్మకంటి బ్రహ్మయ్య , షేక్ లాల్ ఏనుగంటి పుల్లయ్య చౌదరి , యడవెల్లి వెంకటరెడ్డి వివిధ హొదాలలో గల నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయం మనదే..భారీ మెజారిటీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.**
ఈ ఎన్నికల్లో పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని భారీ మెజారిటీనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు సమితి మండల, గ్రామ కన్వీనర్లతో హనుమకొండలోని వారి నివాసంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో జరిగిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే బి.ఆర్.ఎస్. మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు.అందరి సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతుభందు కన్వీనర్లు,సొసైటీ చైర్మన్లు,కమిటీ సభ్యులు,మండల కో ఆప్షన్లు,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కరస్పాండెంట్ మృతికి శ్రద్ధాంజలి ఘటించిన ట్రస్మా వాక్



**జ్యోతినగర్ నవంబర్1పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సెయింట్ మాథ్యూస్ స్కూల్ మాజీ కరస్పాండెంట్ అరవింద్ నాయర్ ఈ మధ్యన హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన వారి మరణానికి చింతిస్తూ బుధవారం ఎన్టీపీసీ ఏఆర్ ఆర్ గార్డెన్ లో జరిగిన సంస్మరణ సభలో ప్రభుత్వ ఆమోదిత పాఠశాల సంఘం నాయకులు మరియు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ కరస్పాండెంట్ సంఘ నాయకులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇందులో అరుకాల రామచంద్రారెడ్డి, అదర్ సండే సమ్మారావు, బందారపు యాదగిరి గౌడ్, కొత్త శ్రీనివాసరెడ్డి, భోగ నాగరాజు వెంకట్, మడిపల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయండి.



**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 1/ అక్షరం న్యూస్:-**
ఆదివాసీల హక్కులను కాలరాస్తూ ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే రాజకీయ నాయకులను నిలదీయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూణెం సాయి దొర అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాల కాలంలో విద్య, ఉద్యోగ,వైద్య,ఉపాధి,వ్యవసాయ రంగాలలో ఆదివాసీలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరో పించారు.ఆదివాసీ సమస్యలు పరిష్కరించ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.ఆదివాసీల డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చని రాజకీయ పార్టీలకు ఆదివాసుల ఓట్లు కావాలా అని ప్రశ్నించారు.ఆదివాసీల హక్కులు, సమస్యలపై స్పందించని నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.మారుమూల ఆదివాసి ప్రాంతాలకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, రహదారులు,విద్య,వైద్య,సౌకర్యాలు లేవన్నారు. రోగం వస్తే జెట్టి కట్టి రోగులను మోసుకొచ్చే పరి స్థితి నేటికీ ఉండటం సిగ్గుచేటన్నారు.భూమిని, అడవిని నమ్ముకుని ఆదివాసీలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఓట్లను వినియోగించుకొని..అధి కారంలోకి రాగానే చట్టాల సవరణకు కుట్రలు చేస్తున్నా యని ఆరోపించారు.ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్,చింతా మోహన్, కనితి వెంకటకృష్ణ,మట్టి రమేష్,పూనెం మునేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

వెంకటేశ్వరపల్లిలో బిజెపి, కాంగ్రెస్ ఖాళీ.





**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.**
హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీకు చెందిన 50 మంది, పరకాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, వార్డు మెంబెర్ మునిగాల సంతోష్ రావు, నడికూడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఅర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇవాళ బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బీఅర్ఎస్ పార్టీ కండువ కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఏ కష్టం వచ్చినా వెన్నుదన్నుగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాన్నారు. బీఅర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సస్యశ్యామలంగా మారిందన్నారు. ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధిని బీఅర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సాధారణ ఎన్నికలలో బీఅర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఅర్ఎస్ పార్టీ గెలుపును అపలేరన్నారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిక.

బిజెపి కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు ఆత్మకూరు గ్రామ వార్డు సభ్యులు బయ్య రాజు ఆధ్వర్యంలో ఏ. రమేష్, బి. శ్రీనివాస్, బి .రవి, రాజు, కుక్కల కుమారస్వామి, రాజయ్య, యాసీన్ తదితరులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకలను చూసి యువకులు బిజెపిలో చేరుతున్నారని అన్నారు. పరకాల నియోజకవర్గం లో యువత చల్లా ధర్మారెడ్డి చేసిన అన్యాయాల అక్రమాలను ఎదిరించి బిజెపిలో చేరి రాబోయే ఎన్నికలలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పీ జయంత్ లాల్, నిరంజన్, సంఘ పురుషోత్తం, దుబాసి వెంకటస్వామి, మార్త రాజభద్రయ్య పాల్గొన్నారు.

## మణుగూరు పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు/ నవంబర్.01/అక్షరం న్యూస్బీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ఆదేశాలమేరకు బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డిప్యూటీ డెమో ఫైజ్ మోహిఉద్దీన్ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని పలు ప్రైవేటు మరియు గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా అధికారులు పరీక్షా కేంద్రాలకు పలు హెచ్చరికలు జారీ చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకంగా నిర్వహించిన వారికి చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీలు చేసిన నివేదికను జిల్లా వైద్యాధికారిణి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ పాల్గొన్నారు.



## పరకాల బీఆర్ఎస్ లో రగులుతున్న అసంతృప్తి సెగలు.

### కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్న కార్యకర్తలు, నాయకులు.

### రేవూరి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఎంపీటీసీలు, సర్పంచులు.





**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.**

రేవూరి ప్రకాశ్ రెడ్డి రాకతో పరకాల రాజకీయం ఆసక్తికరంగా మారింది.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియంతృత్వ పోకడాలతో విసిగిపోయిన జనం కారు దిగిపోతున్నారు. ఇన్నేళ్లు ప్రత్యామ్నాయం కనిపించక దిక్కుతోచని పరిస్థితిలో కొనసాగిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల్లో రేవూరి రాకతో ఆశలు చిగురించాయి. మచ్చ లేని వ్యక్తిత్వం ఉన్న రేవూరితో కలిసి పని చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు రేవూరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. నీతి గల నేత రేవూరి ప్రకాశ్ రెడ్డి కి అండగా నిలబడేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా లక్ష్మీపురం ఎంపీటీసీ పల్లెబోయిన సునీత, మాజీ ఎంపిటిసి బండి నారాయణ, పల్లెబోయిన శ్రీను, సర్పంచ్ ఆముదాలపల్లి క్రాంతి గౌడ్, పోచారం మాజీ ఎంపీటీసీ కోరె శ్రీను, ఎస్సారెస్పీ చైర్మన్ పల్లె బోయిన రవి, వెంకటాపూర్ సర్పంచ్ సిలువేరు ఈశ్వరమ్మ- చిన్నయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ పార్లమెంటు పరిశీలకులు రవీందర్రావు ఉత్తమ దల్వి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేత ప్రకాశ్ రాథోడ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఏఐసీసీ పరిశీలకులు శోభారాణి, శ్రవణ్ పార్టీలో చేరిన వారికి స్వాగతం పలికారు. కలిసికట్టుగా పనిచేసి రేవూరి ప్రకాశ్ రెడ్డి ని బంపర్ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### దొంతి ప్రచారగెలుపులో మహిళ రైతులతో తక్కళ్ల పెల్లి



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం /నవంబర్ 1 అక్షరం న్యూస్/**

కానాపురం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ సభ్యులు నర్సంపేట ఏమ్మెల్యే అభ్యర్థి పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఖానాపూర్ మండలం అశోకనగర్ లో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ లను ప్రతి గడప తిరుగుతూ మహిళ రైతులకు తో కాంగ్రెస్ అధికారంలోకి వొస్తే రైతులకు ఏకకాలంలో 2లక్షలు రుణమాఫీ, లావుని, అసైన్డ్, పోడుభూము లకు సర్వే చేసి అన్నికులల వారికి పట్టాలు ఇవ్వడం, పెట్టుబడి సహాయంగా ప్రతి ఎకరాకు ఇందిరమ్మ రైతు భరోసా కింద 15000 రూపాయల పెట్టుబడి సహాయం, వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకను అనుసంధానం చేయడం. తెలంగాణ లో ఎక్కడికి పోయిన మహిళలకు ఉచిత బస్, గృహలక్ష్మీ కింద ఇంటి యజమానిరాలుకు 2500,ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచితంగా కరెంట్,500 వందలకే గ్యాస్ సిలిండర్ ,ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టుకునే పేదలకు హరిజన గిరిజనులకు6లక్షలు ఇతర కులాల వారికి 5లక్షలు పేదప్రజలు కలలు కన్న కల నెరవేరలంటే నర్సంపేట లో చేతి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ల పెల్లి రవిందర్ రావు అశోక్ నగర్ లో జోరుగా ప్రచారం చేశారు.ఈకార్యక్రమంలో ఖానాపురం మండల బీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్ యాదవ్,అశోకనగర్ ,అయోద్యనగర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గుండ్ల యాకయ్య, ఖానాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగాపాణి, ఎస్సీ సెల్ మండల్ అధ్యక్షుడు జాడి అచుతాం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోత్ జగన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిందర్ ,సారయ్య, కీసర అజయ్, బొంపెల్లి అనిల్, కర్రె మల్లయ్య వరదయ్య తదితరులు పాల్గొన్నారు.లి

## బెంగుళూరు లో ఈ నెల 3,4 తేదీలలో మకిల్ శిక్షణా తరగతులు

**జ్యోతినగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్ల అక్షరం న్యూస్**

ఈనెల 3,4 తేదీల నుంచి బెంగళూరులోపెరుగుతున్న ప్రైవేటీకరణ, లేబర్ కోడ్ అంశాలపై యూనియన్లం నాయకుల రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఉపేందర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకర్ణాటక,తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలకు చెందిచెందిన హెచ్ఎంఎస్ నాయకులు 5 చొప్పున మొత్తం 25 మంది పాల్గొంటారని ఆయన చెప్పారుజర్మనీకి చెందిన ( ఫెడ్రిక్ ఎబెర్ట్ షెటుంగ్ ) సంస్థ సహకారంతో తో హెచ్ఎంఎస్ అనుబంధ సంస్థ ( మనిబెన్ కారా ఇన్స్టిట్యూట్ ) సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ రెండు రోజుల శిక్షణా తరగతుల్లోజర్మనీకి చెందిన ఎఫ్ ఈ ఎస్ అధికారి అనూప్ శ్రీవత్సవ తో పాటు హెచ్ఎంఎస్ జాతీయ ప్రధాన కార్యర్శి శ్రీ.హర్భజన్ సింఘ్ సిద్ధ, డాక్టర్ జి.మంజునాథ, అడిషనల్.లేబర్ కమిషనర్ ఎం కే ఐ డిప్యూటీ .డైరెక్టర్ రాజేంద్ర గిరి పాల్గొంటారు.అదుపు లేకుండా పెరిగి పోతున్న కాంట్రాక్ట్ కార్మికులను లో పనులు చేయించడం మరియు అమలు లోకి వస్తున్న 4 లేబర్ కోడలు తద్వారా తలెత్తే సమస్యలు , కార్మికుల హక్కులపై వాటి ప్రభావం వంటి అంశాల పై విస్తృతంగా చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారుతెలంగాణ రాష్ట్రం నుండి తనతోపాటు ,కే.సంజీవ రావు, జి.మల్లేష్ యాదవ్,ఎస్.వెంకటేష్ మరి సాదు రాజు తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహార వితరణ




**కొడకండ్ల, నవంబర్01(అక్షరం న్యూస్):**

లయన్స్ జిల్లా 320 ఎఫ్ గవర్నర్ ఎన్.వెంకటేశ్వర రావు సారధ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొడకండ్ల టౌన్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ఒక నెల మొత్తం కొడకండ్ల బస్ స్టాండ్ దగ్గర నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.లయన్స్ జిల్లా పూర్వ అధ్యక్షులు గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం రోజున నిర్వహించిన అన్నదాన వితరణ దాత లయన్స్ క్లబ్ జిల్లా సెక్రెటరీ రేవూరి రమణారెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మరియు క్లబ్ సభ్యులు రీజియన్ చైర్ పర్సన్ డాక్టర్ వి.శారద (ఎమ్జెఎఫ్), జెడ్ సి వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్ లయన్ పేరం రాము, సెక్రటరీ దోర్నం ప్రభాకర్, ట్రెజరర్ గాజుల రాములు, క్లబ్ సభ్యులు దామెర రవీందర్,రమేష్, ఎండిఆసీఫ్, పెద్దపుడి ప్రసన్న, నేతి కొండయ్య,రాపోలు సుదర్శన్, నర్మెట ఉపేందర్,మోడపెల్లి సోమన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ మెంబర్స్ కృతజ్ఞతలు తెలియజేసారు.

# సైబర్ నేరాలపై జర తస్మాత్ జాగ్రత్త...!

-వేములవాడ రూరల్ పోలీసులు.
-హన్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు.
-రోజుకూ పెరుగుతున్న నేరాలు, పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు.
-అనవసర లింక్ లు క్లిక్ చేయొద్దు, ఓటీపీ పాస్వర్డ్ లు ఎవరికీ చెప్పొద్దు.
-సైబర్ జాగరుక్త దివాస్ సందర్భంగా విద్యార్థుల కు సూచనలు.
-వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్.





**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):**

సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల డబ్బులు దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇతర యాప్లు, లింకులు, ఈ మెయిల్స్తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై నేరాల నియంత్రణపై దృష్టిపెట్టారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా పోలీసులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. నేడు వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ సీఐ కృష్ణ కుమార్ హాజరై మాట్లాడుతూ అనవసర లింక్లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై వివరిస్తున్నారు. గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్కాల్స్, వాట్సాప్, ఫేస్బుక్, చాటింగ్కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి, తస్మాత్ జాగ్రత్త అని పోలీసులు ప్రజలకు పదేపదే హెచ్చరిస్తుమని. అయినా కొందరు అమాయకులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారు. బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని%ౌా% ఆధార్ నంబర్ చెప్పండి%ౌా% మీ మొబైల్కు వచ్చిన ఓటీపీ చెప్పండి%ౌా% మీ ఏటీఎం పనిచేయడం లేదని%ౌా% మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్మెంట్ పేరుతో%ౌా% క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని%ౌా% ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారు ఇలాంటి బారిన పడకూడదని వివరించారు.

కొత్త తరహా మోసాలు..

సైబర్ నేరగాళ్లు కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారు. వీటిపై విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. మొబైల్కు వచ్చిన లింక్లు, మెసేజ్లు చదవకుండా క్లిక్ చెయవద్దు. అనుకోకుండా బ్యాంక్ ఖాతా నుంచి డబ్బు పోతే 1930 టోల్ ఫ్రీ నంబర్కు డయల్ చేస్తే సంబంధిత అకౌంట్ను ఫ్రీజ్ చేస్తారు. పోలీసులను ఆశ్రయించాలి. అనవసర యాప్స్ డౌన్లోడ్ చేసుకోవద్దు. వాట్సాప్ నంబర్లకు వచ్చే మెసేజ్లు, సెల్ఫోన్కు వచ్చే మెసేజ్లు, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్లో వచ్చే అనవసర లింకులు ఓపెన్ చేయొద్దు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి. ఆన్లైన్, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు.

తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

1930 టోల్ ఫ్రీ నంబర్

ఆన్లైన్ మోసాలే కాకుండా సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వేములవాడ రూరల్ సీఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కల్పించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్ఫ్రీ నెంబర్కు కాల్ చేసి, వివరాలు, తెలియజేస్తే 24గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని అన్నారు.

ఇవి పాటిస్తే మంచిది%

%మొబైల్కు వచ్చిన ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు. అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలి. బహుమతులు, లాటరీలు గెల్చుకున్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దు. వర్క్ ఫ్రం హెూం ఉద్యోగం కల్పిస్తామని చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలి. బయటి ప్రాంతాల్లో ఉచిత వైఫై ఉపయోగించకపోవడం మంచిది. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్లోడ్ చేయకపోవడం ఉత్తమం. గోప్యత పాటించాలని పోలీసులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, సైబర్ కానిస్టేబుల్ రాజశేఖర్, సతీష్ మరియు హెూమ్ గార్డ్ మల్లేశం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

## బీసీ బిడ్డ దొరల మీద పోరాటం చేస్తున్నందుకు బీసీలం గర్వపడుతున్నాం...!

### ఆత్మీయ సమ్మేళనంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బిసి బిడ్డ డాక్టర్ గోలి మోహన్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్వేములవాడ నియోజకవర్గం బహుజన సమజ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డాక్టర్ గోలి మోహన్ ని భారీ మెజార్టీతో ఏనుగు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తామని ఆశీర్వదించారు. డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ ఒక రైతు కొడుకు ఒక బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను అని ముదిరాజు కులస్తులందరూ ఆశీర్వదించాలని మీ పిల్లల భవిష్యత్తు కొరకై మీ భవిష్యత్తు కొరకై ముదిరాజుల అందరిని ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తానని మాట ఇచ్చారు ఈ సందర్భంగా ముదిరాజు కులస్తులు మాట్లాడుతూ ఒక బీసీ బిడ్డ దొరల మీద పోరాటం చేస్తున్నందుకు గర్వంగా ఉందని నీలాంటి చదువుకున్న మేధావిని మేము తప్పకుండా మా పిల్ల భవిష్యత్తు కొరకు గెలిపించుకుంటామని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణంముదిరాజ్ కులస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో సి సి యక్స్ సేవలు అభినందనీయం




-పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి
-జిల్లాలో వరి సాగు చేసే రైతులందరికీ సిసిఎక్స్ పైపుల పథకాన్ని వర్తింపజేయాలి
-సీసీ ఎక్స్ స్టేక్ హెూల్డర్స్ సమావేశానికి భారీగా హాజరైన సంగెం మండల రైతులు

**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 01/అక్షరం న్యూస్.**

వ్యవసాయ రంగంలో వస్తున్న అధునాతన పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని ఆ దిశగా కృషి చేస్తున్న సి.సి.ఎక్స్.సేవలు అభినందనీయమని పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున సంగెం మండలంలోని రైతు వేదికలో సిసిఎక్స్ సంగెం మండల కో-ఆర్డినేటర్ వేల్పుల అనిల్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుల సమావేశానికి రార్స్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త నాగభూషణం రిటైర్డ్ జె.డి.ఎ.ఉపేందర్ రెడ్డి,ఏఈఓ సమత,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వరి సాగులో అధికంగా నీరు ఉండడం వల్ల మిథైల్ విష వాయువు ఉత్పత్తి అయి పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిందని,ఈ గ్యాస్ ఉత్పత్తిని తగ్గించేందుకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సీసీఎక్స్ సంస్థ వరి సాగులో తడి పొడి విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు.

**వరిలో తడి-పొడి విధానం మేలు**

మారుతున్నవాతావరణ పరిస్థితుల వల్ల భూగర్భజలాలపై ఒత్తిడి పెరుగడంతో వరిసాగులో నీటి సామర్థ్య యాజమాన్య పద్ధతులు పాటించాలని,మిథేన్ కాలుష్య కారకం నివారణకు తడి-పొడి సాగు విధానం అవసరమని పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జేడీఏ-కె.ఉపేందర్ రెడ్డి,సి సి ఎక్స్ కన్సల్టెంట్ చందర్,సృజన,వరంగల్ జిల్లా కోఆర్డినేటర్:జి దేవేందర్,క్లస్టర్ కోఆర్డినేటర్ ఆర్ రవీందర్,ఫీల్డ్ కోఆర్డినేటర్లు,మండల రాజు,మాందపురి రాజు,రాజులపాటి మురళి,తదితరులు రైతులు పాల్గొన్నారు

## 4న జలవిహార్ లో జరిగే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనమును విజయవంతం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.01/ అక్షరం న్యూస్**

నవంబర్ 4న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ భద్రాద్రి జిల్లా బాధ్యులు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. నవంబర్ 4వ తేదీన , జలవిహార్ లో జరిగే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ ,అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో , బార్ ఉపాధ్యక్షులు దుంద్రా రమేష్ న్యాయవాదులు పలివెల గణేష్ బాబు, గాజుల రామ్మూర్తి, జంగాల పద్మనాభరావు, బి చిరంజీవి రావు, శెట్టిపల్లి వెంకట రామారావు , మల్లెల ఉషారాణి, గుమ్మడి శాంత, రాచకట్ల సుజాత,జీ శిరీష, వేముల మధుకర్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, కే శ్రీధర్ , పల్నాటి రమణ శ్రీరాముల రవి ,ఎన్ .శ్వేత, పిరూప ,లక్కినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సీపీకి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్





**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 01 (అక్షరం న్యూస్)**

నూతనంగా బాధ్యతల స్వీకరించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన అభిషేక్ మహంతి ఐపీఎస్ ని కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ మరియు డిటివో నాగలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్01/అక్షరం న్యూస్:**-మండల పరిధిలో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఈడిగోపల్లి గ్రామంలో బుధవారం జరిగింది ఈ విషయం ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.అనంతరం వివరాల ప్రకారం ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన గొల్ల శరణప్ప 35 గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలై తాగుడుకు బానిస అయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.

# వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ లో చేరడంతో
# కొత్త ఉత్సాహంతో కాంగ్రెస్... సీనియర్లతో సమన్వయం

**జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఈ ప్రాంతంలో కాక పెదనాన్నగా పేరు పొందిన మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి తనయుడు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి బిజెపి పార్టీకి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్ లో చేరారు. దీంతో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది. రామగుండం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలోని అన్ని శ్రేణులను ఆయన ఐక్యం చేసే అవకాశాలు ఉన్నాయి. వెంకటస్వామి కి రామగుండం పారిశ్రామిక ప్రాంతం అంటే ప్రత్యేకమైన అభిమానం ఉంది. 1989లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఆయన పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై కేంద్ర మంత్రిగా రెండుసార్లు పనిచేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన ఎంపీగా ఉన్న సమయంలో రామగుండం నియోజకవర్గంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బడికిల రాజలింగం గుమ్మడి నరసయ్య రేవెల్లి రాజారాం గుమ్మడి కుమారస్వామి ధారా వీరస్వామి మాస రాజయ్య ఈదరాయనరసు, బాబర్ సలీం పాషా అయోధ్య సింగ్ సిహెచ్ నరసయ్య ముంజ మల్ల గౌడ్ పాపయ్య మాధవరావు తోపాటు జంజర్ల రాములు ఐరెడ్డి రాములు ట్రేడ్ యూనియన్ లో లీడర్ వెంకటేశ్వరరావు రామకృష్ణారావు నడిపెల్లి రామ్మోహన్రావు తదితరులతో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా కనిపించేది. వెంకటస్వామి నేతృత్వంలో నాయకులు అంతా కలిసి కట్టుగా పని చేసేవారు. కార్యక్రమంలో అనేకమంది సీనియర్ నాయకులు మృతిచెందగా కొత్త తరం నాయకత్వం ముందుకు వచ్చింది. 2009లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వివేక్ వెంకటస్వామి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమ ముమ్మరంగా సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వెంకటస్వామి పొన్నం ప్రభాకర్ మధుయాష్కి ఎంపీలుగా ఉండి తెలంగాణ ఉద్యమానికి మద్దతు పలికారు. ఆ తర్వాత ఆయన టిఆర్ఎస్ లో చేరారు. 2014 ఎన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కొంతకాలానికి మళ్లీ టిఆర్ఎస్లో చేరి ప్రభుత్వ అధికార ప్రతినిధిగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆయనకి ఇవ్వకపోవడంతో ఆయన బిజెపిలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన ఆయన దాదాపు గత నాలుగు సంవత్సరాల నుంచి బిజెపిలో అంకితభావంతో పని చేస్తూ వచ్చారు. రాష్ట్రంలో జరిగిన అనేక ఉప ఎన్నికల్లో ఆయన బాధ్యతలు తీసుకొని పనిచేశారు అయితే బిజెపి పార్టీ ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల దృష్ట్యా టిఆర్ఎస్ తో ఢీకొనే పరిస్థితి లేదని తెలుసుకొని ఆయన మళ్లీ తన సొంత గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీకి రావడం పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లో ఎంతో ప్రభావం చూపే అవకాశం ఉంది. రామగుండం నియోజకవర్గం లోని ఐఎన్టీయూసీ నేతలు జన ప్రసాద్ నరసింహారెడ్డి ధర్మపురి మంగ లక్ష్మీపతి గౌడ్ తదితర నాయకులను, ఎన్టిపిసి లోని జాతీయ నాయకుడు బాబర్ సలీం భాష



సీనియర్ కాంగ్రెస్ నేత గుమ్మడి కుమారస్వామి రామగుండం నియోజకవర్గంలో బలంగా పనిచేయడానికి వివేక్ అభ్యర్థించే అవకాశం ఉంది. ఎన్ని పార్టీలు మారినా వివేక్ వెంకటస్వామి కి రామగుండం నియోజకవర్గంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. వివేక్ కు ఎంతోమంది అభిమానులు ఉన్నారు రామగుండం నియోజకవర్గంలో ప్రస్తుతం టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య పోరు హోరాహోరీగా కొనసాగుతోంది. ప్రతిరోజు ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్లోకి.. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి నాయకులు కార్యకర్తలు పార్టీ మారుతున్నారు రామగుండం నియోజకవర్గం లో ప్రస్తుతం చతుర్ముఖ పోటీ నెలకొన్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి మక్కాన్సింగ్ రాజు బిజెపి నుంచి కందుల సంధ్యారాణి ఇండిపెండెంట్గా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్తో పోటీ పడుతున్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన జెడ్పిటిసి సంధ్యారాణి బిజెపిలో చేరడానికి వివేక్ వెంకటస్వామి సహకారం ఉంది. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిజెపిలో కొంత అయోమయం నెలకొంది. ఎన్నికల సమయం వరకు ఇంకెంత మంది ముఖ్య నాయకులు పార్టీలు మారుతారో తెలియని పరిస్థితి నెలకొంది.

## దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తెలుసుకుందాం

### హత్య రాజకీయాలతో బిఆర్ఎస్ గెలుపును ఆపలేరు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 1 :**

రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కింది స్థాయి కార్యకర్తలు చేస్తున్న హత్య రాజకీయాలతో బిఆర్ఎస్ గెలుపును ఆపలేరని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని జెడ్పిటిసి సభ్యుడు బొల్లం అజయ్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అన్నారు. మండలకేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆడలేక మద్దెల ఓడిందనే చందంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని వీరి ఆరకాచకాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ హత్య యత్నం చేయడం పిరికి పందల చర్యగా అభివర్ణిం చారు. దాడులు చేయడం బిఆర్ఎస్ కూడా తెలుసు ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం ఐతే సహించేదిలేదని హెచ్చరిం చారు. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందా మని వారన్నారు,ఈ నెల 2న నేడు (గురువారం) బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి రామన్న గూడెం,కోడూరు,గబ్బెట, కన్నాయ పల్లి, మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లి గ్రామాలలో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశాలకు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు ప్రజా ప్రతినిధులు,మహిళలు, అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మసిపట్ల విజయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు దోనికెల రమాదేవి, కావటి రాజయ్య, జేరిపోతుల మహేందర్ కావటి రాజయ్య ,శాగ నాగరాజుబీశాగ సురేష్, శివరాత్రి రాజు,దుబ్బాక హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక పద్ధతి ప్రకారం పని చేయాలంటే భారతీయ జనతా పార్టీకే సాధ్యం

### –డాక్టర్ కాళీ ప్రసాద్ రాకతో ఊపందుకున్న బిజెపి పార్టీ.

**వరంగల్ జిల్లా/సంగెం/ నవంబర్ 01/అక్షరం న్యూస్.**

సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో కూచనగార్డెన్లో మెగా మహిళా సదస్సును భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మహిళలు భారీ సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో డాక్టర్ కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం గ్రామం నుండి భారతీయ జనతా పార్టీలోకి మహిళలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తిరిగాను ఏ ఒక్క గ్రామమైన అభివృద్ధికి నోచుకోలేదని తెలియజేశారు. ప్రతి ఒక్క ఆడపడుచులు ఆలోచించే అవసరం ఉందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నీళ్ల మాటలు అయిపోయాయని బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే ఇంటికి ఒక్క ఉద్యోగం అన్నారు, ఉద్యోగం ఇవ్వలేకపోయారు. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేశారు. గృహలక్ష్మి పేరుతో ఇల్లు ఇప్పుకుని ఒక్కొక్కరు ఆగమయ్యారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సంపాదించుకోనుడే తప్ప ఏ ఒక్క సామాన్యునికి బడుగు బలహీన వర్గానికి ఎలాంటి లబ్ధి పొందలేదని అన్నారు.కావున భారతీయ జనతా పార్టీ తరపున నేను ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్నాను కావున కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి . మాట్లాడుతూ సొమ్ము ఏమో కేంద్రానిది సోకేమో రాష్ట్రానికి ఇది మీ అందరికీ తెలిసిన విషయమేనని ప్రతి ఒక్కరూ మర్చిపోవద్దని చెప్పారు. రేషన్ బియ్యం నుండి సీసీ రోడ్లు గాని స్మశాన వాటికలు గాని మరి ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆడపడుచుల గురించి ఆలోచించి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని మరుగుదొడ్డి నిర్మాణం పనులు చేపట్టారు.ఉచిత బియ్యం కేంద్రాం ఇస్తుంది,కానీ బిఆర్ఎస్ పార్టీ వాళు కేంద్రమేమి ఇస్తలేదని మిమ్ములను మభ్యపెడుతున్నారు. కాబట్టి ఈ విషయం గమనించి మీరు ఎవరు మోసపోవద్దని చెప్పారు. కావున ఈ ఒక్కసారి అయినా భారతీయ జనతా పార్టీకి అందరూ కలిసికట్టుగా ముందుండి నడిచి భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో పరకాల లో కషాయం జెండా ఎగిరేయాలని మహిళలకు యువతకు ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గట్టి కొప్పుల రాంబాబు జిల్లా పార్టీ కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏ బెజ్జంకి శేషాద్రి సలహాదారులు తక్కలపల్లి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు నరహరి సమ్మిరెడ్డి భుజంకి కొమ్మలు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు బుట్టి కుమార్ స్వామి యాదవ్ పరకాల కౌన్సిలర్ ఆర్పి జయంతి లాల్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి రహమతుల్లా





యాదవ్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దామరొప్పుల చంద్రమౌళి గొర్ల కాపరుల సెల్ అధ్యక్షులు జక్క చేరాలు మండల ఉపాధ్యక్షులు భోగ కోటేశ్వర్ జిల్లా నాయకులు బొమ్మ రవి గౌడు సంగారబోయిన రాజు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పనిచేయండి

### – బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి





**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 01 (అక్షరం న్యూస్)**

పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి మానకొండూర్ నియోజకవర్గం పార్టీని గెలిపించాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు, ముఖ్య నాయకులతో బుధవారం మల్లాపూర్ గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ బూత్ ల వారిగా ఉన్నటువంటి ఓటర్లను కలిసి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు.ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న ఆరెపల్లి మోహన్ గతంలో ఎన్నో రకాల మంచి పనులు చేశారని అట్టి పనులను ప్రజలకు తెలపాలని అన్నారు.వ్యక్తిత్వం లో ఆరెపల్లి మోహన్ ప్రజాధరణ కలిగిన నేత అని పేర్కొన్నారు.రాజకీయంగా అపార అనుభవం ఉన్నటువంటి నాయకున్ని ఎన్నుకోవాలనే విధంగా ప్రచారంలో ప్రజలకు వివరించాలని అన్నారు.నెల రోజుల పాటు పూర్తి స్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్ తో పాటుగా వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి లో చేరిన యువకులు**

యువకులంతా బీజేపీ కి మద్దతుగా నిలవాలని బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ కోరారు. మల్లాపూర్ గ్రామంలో సుమారు 90 మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు మండల శాఖ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో పాశం అజయ్, సింగసాని రాజు, పాశం వంశీ, బత్తిని ప్రశాంత్ ల నేత్రుత్వం లో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ సమక్షంలో పార్టీలో చేరారు.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, గుండోజు సంపత్, అన్నాడి రమణారెడ్డి, పాశం వెంకటయ్య, పల్లె కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

### కాంగ్రెస్ జిల్లా నాయకుడు మహేందర్ రెడ్డి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 1 :**

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గాదె మహేందర్ రెడ్డి అన్నారు, బుధవారం మండల కేంద్రంలోకాంగ్రెస్ ప్రచారంలో భాగంగా గడపగడపకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రచారం చేస్తూ స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిసింగపురం ఇంద్రకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు,ఈ సందర్భంగా గాదె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మండల కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయంలేదని, బిఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదు, జూనియర్ కాలేజీ,రైల్వే స్టేషన్ లో పలు రైళ్ల హాల్టింగ్ గురించి పలుమార్లు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ ,ఎంపీకి దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు, గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ఉన్నాయి. ఇంతవరకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా పేద ప్రజలకు కట్టించి ఇవ్వలేదు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలోరఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీటీసీ పేర్నె ఉషా రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాష, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుముల వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి, రంగు రాజు, గుండె వెంకటయ్య,దినేష్ ఎడ్లఅజయ్, అభినవ్, శాగ శ్రీనివాస్, షాడ కుమార్ ,కడారి ఐల మల్లేష్ ,కడారి ఐలయ్య, కడారి అఖిల్, సింగారపు యాదగిరి, కొయ్యడి ఇస్తారి, కడారి ఆంజనేయులు, కడారి ఆంజనేయులు,బొట్ల చంద్రయ్య, ఆరూరి గాలయ్య, షాగా మహేష్,ఖలేజా, నీలంలడ్డు కుమార్, కడారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి లో తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక పూజలు...

### ఎమ్మెల్యే చందర్ రెండవసారి ఎమ్మెల్యేగా గెలవాలని చిలుకలయ్య గుడిలో పూజలు



**జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పట్టణ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చిలకలయ్య గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో తెలంగాణ ఉద్యమకారులు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే చందర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవాలని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో దుకాణ దారులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేటి నుండి తెలంగాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ప్రతిరోజు రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, ఈదునూరి పర్వతాలు, ఈదునూరి శంకర్, వంశీ, పొన్నం విజయ్ గౌడ్, వోల్లాల మల్లేష్, కంది సతీష్, వీర లాల్, దర్ని పోచం, రంగు దుర్గాప్రసాద్, గుండేటి కిషోర్, గొర్రె వెంకటేష్, కుసుమ వెంకటేష్, గోలివాడ మల్లేష్, ఎర్రోళ్ల కుమారస్వామి, చింతల సత్యం, మిట్టపల్లి అనిల్, సుద్దాల రవి, చింతల శంకర్, గూడెం తిరుపతి, కొలుగూరి విజయ్, ఈదునూరి శ్రీనివాస్, మిట్ట లక్ష్మణ్, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా కరాటే పోటీల్లో వేములవాడ విద్యార్థులకు పతకాలు..!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):**

పెద్దపెల్లి జిల్లా ఎన్ టి పి సి లో ఆదివారం నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్( ఎస్ జి ఎఫ్ ) అండర్ -14, 35,45 కేజీల విభాగంలో జరిగిన కరాటే పోటీల్లో వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ కు చెందిన సిహెచ్ సూర్య సుశీల్, హంసిని స్కూల్ కి చెందిన ఏ. హరిహరన్, సిరిసిల్ల పట్టణంలోని కేంద్ర విద్యాలయం కు చెందిన శివ చరణ్ తేజ సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గౌతమ్ మోడల్ స్కూల్ కరిస్పాండెంట్ బుర్ర ఉమా రమేష్, ప్రిన్సిపల్ రమేష్, హంసిని స్కూల్ కరెస్పాండెంట్ సంతోష్ తో పాటు అధ్యాపక, బృందం విద్యార్థులు బుధవారం అభినందించారు.




## భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం..

**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.**

శాయంపేట మండలం రాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ అట్ల రాజేందర్, టిఆర్ఎస్ నాయకులు సిద్దూరి తిరుపతిరావు, గడ్డం రాజు, గజ్జల రఘు, మాదారపు రవీందర్రావు ,లింగంపల్లి దేవేందర్ ,పొన్నం రవీందర్ లతోపాటు సుమారు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి సభ్యులు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు.నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టి గండ్ర సత్తన్న ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారి గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామని నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి , మండల నాయకులు చిందం రవి మారపల్లి బుజ్జన్న దుబాసి కృష్ణమూర్తి ,డిటి రెడ్డి, రాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణరావు ,నర్సింగరావు, పరమేశ్వర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## కునారం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 1 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని కునారం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జగదాంబ మాత ఆలయంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ప్రతి ఇంటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ కు ఓటు వేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు .అనంతరం స్వర్గీయ గీట్ల ముకుంద రెడ్డి కి నివాళి అర్పించి ర్యాలీ గా బయలుదేరుతూ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా చేరుకొని డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం ఏర్పాటు కాబడిన రాష్ట్రాన్ని దోపిడీ దొంగల పాలన నుండి విమిక్తి గావించాలని పిలుపునిచ్చారు. అలాగే ర్యాలీ కొనసాగిస్తూ బాబు జగజీవన్ రామ్ కూడాలికి చేరుకొని మహనీయుల ఆధార్శాలతో పారదర్శకమైన పాలన కాంగ్రెస్ అందిస్తుందని కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు సాధనవేనా రాజేశ్వరి కొమురయ్య. మాజీ సర్పంచ్ డొనికెన మొగిలి, వార్డు సభ్యులు ఎడెల్లి పద్మ మొండయ్య, కోట కుమార్,, మండల సత్తయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కవ్వంపెల్లి శ్రీకాంత్, యువజన అధ్యక్షులు పెండం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు దొమ్మటి రాజయ్య, కొట్టె శంకర్, మీసాల కుమార్,బంధారపు మల్లయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించి భరోసా నందించిన డాక్టర్ వికాస్ రావు...!

**బొమ్మన గ్రామానికి ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైకుంఠ రథంను అందజేసిన డా. చెన్నమనేని వికాస్.**







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 01 (అక్షరం న్యూస్):**

డా. చెన్నమనేని వికాస్ పర్యటన లో భాగంగా కథలాపూర్, పోతారం, దుంపేట గ్రామాల్లో బాధిత కుటుంబాలైన మాజీ సర్పంచ్ ముస్కెం సత్యనారాయణ గౌడ్, చిన్న రాజా మల్లయ్య, మామిడి పెల్లి తిరుపతి, కదారి రాజుల కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసానందించారు మరియు గ్రామలలో ప్రజల తో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బొమ్మన గ్రామానికి ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైకుంఠ రథంను అందజేసిన డా. చెన్నమనేని వికాస్.అనంతరం ధూ%శీ%పేట, దులుర్, ఇప్పపల్లి, బొమ్మన, పోతారం మరియు కథలాపూర్ మండల కేంద్రంలోని బొమ్మన మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, ప్రజలు, యువతను భారీ సంఖ్యలో మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ సమక్షంలో డా. చెన్నమనేని వికాస్ కాషాయ కండువా కప్పి భారతీయ జనతా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, దులుర్ గ్రామ సర్పంచ్ లక్ష్మి నర్సయ్య, ధూ%శీ%పేట గ్రామ సర్పంచ్ లత, మాజీ జేడ్ పి టి సి వినోద్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు వెంకటేశ్వర్ రావు, మారుతి, ప్రతాప్, జలంధర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండ అంజయ్య, బిజెపి శ్రేణులు, యువత, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనమును విజయవంతం చేయండి

**భద్రాద్రిజిల్లా/కొత్తగూడెం/నవంబర్ 1/అక్షరంన్యూస్ :**

నవంబర్ 4న హైదరాబాదు జలవిహార్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్ లీగల్ సెల్ భద్రాద్రి జిల్లా బాధ్యులు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం నకు సంబంధించిన గోడపత్రికనువిష్కరించారు. నవంబర్ 4వ తేదీన, జలవిహార్ లో జరిగే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్,అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దుంద్రా రమేష్ న్యాయవాదులు పలివెల గణేష్ బాబు, గాజుల రామ్మూర్తి,జంగాల పద్మనాభరావు, బి.చిరంజీవి రావు, శెట్టిపల్లి వెంకట రామారావు , మల్లెల ఉషారాణి, గుమ్మడి శాంత, రాచకట్ల సుజాత, జీ.శిరీష, వేముల మధుకర్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్, కే.శ్రీధర్ , పల్నాటి రమణ, శ్రీరాముల రవి, ఎన్. శ్వేత, పిరూప సత్యనారాయణ పాల్గొన్నారు



# పదేండ్ల కేసీఆర్ పాలనలో వచ్చిన 10 విప్లవాత్మక సంస్కరణలు ఇవే!



ఉన్నతమైన ఆలోచనలు ఉన్న వ్యక్తుల నుంచి మాత్రమే ప్రపంచాన్ని మార్చే గొప్ప సంస్కరణలను ఆశించగలమని గ్రీకులు నమ్మేవారు. దీన్ని ఆచరణాత్మకంగా చేసి చూపించింది కేసీఆర్ సర్కారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో సంస్కరణల పేరు వింటేనే పేద, మధ్యతరగతి బిడ్డలు భయపడే దుస్థితి దాపురించింది. పేదల నెత్తిన భారం మోపడం, కాకులను కొట్టి గద్దలకు వేయడం, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడం.. అనేవే గొప్ప సంస్కరణలుగా ఇప్పటి వరకు ప్రతి జాతీయ, ప్రాంతీయ పార్టీ వ్యవహరించింది. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనూ ఇదే జరిగింది. అయితే, ఏకపక్ష విధానాలకు, దోపిడీ పద్ధతులకు ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ సర్కారు చరమగీతం పాడింది. పేదలు, బడుగు బలహీన వర్గాల కోణంలో ఏకంగా పది విప్లవాత్మక నిర్ణయాలతో సంస్కరణలకు కొత్త అర్థాన్ని ఇచ్చింది. అలా.. దేశానికి కొత్తదారి చూపించి, సంస్కరణలకు అడ్డాగా తెలంగాణ గడ్డ మారింది.

తెలంగాణ ప్రభుత్వం గడచిన పదేండ్ల పాలనలో దేశంలో ఎక్కడా కనీవినీ ఎరుగని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు అండగా నిలబడింది. అనేక పరిపాలనా సంస్కరణలకు సైతం నాంది పలికింది. కొత్త జిల్లాలు, మండలాలు, పంచాయతీలను ఏర్పాటు చేసి పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విధానపరమైన నిర్ణయాలను తీసుకుని ప్రజల చెంతకే పాలనను చేర్చడంతో పాటు, పారదర్శక సేవలను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. ముఖ్యంగా కేసీఆర్ సర్కారు హయాంలో పదేండ్లలో వచ్చిన 10 విప్లవాత్మక సంస్కరణలు ఏమిటో ఓ సారి చూద్దాం%

ప్రజల చెంతకే పరిపాలనను చేర్చడంలో భాగంగా కొత్తగా జిల్లాలు, ఎప్పటికప్పుడు ప్రజల డిమాండ్, అవసరాల మేరకు కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఒక జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు ఒకే చోట ఉండేలా జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్లు, పోలీసు కార్యాలయాలను నిర్మిస్తు న్నది. అధికారుల నివాస సముదాయాలను నిర్మిస్తున్నది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు సైతం క్యాంపు ఆఫీసులను నెలకొల్పింది. ఇక రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాల యాన్ని ఆధునిక హంగులతో నిర్మించింది. అన్ని మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ఈ సచివాలయాన్ని తీర్చిదిద్దింది.

పోలీసు శాఖ




ప్రజల భద్రత కోసం, నేరాలను సమూలంగా అరికట్టేందుకు ప్రభుత్వం పోలీస్ కమిషనరేట్ల సంఖ్యను పెంచింది. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేసేలా రాష్ట్రంలో ఏడు నూతన పోలీస్ కమిషనరేట్లు, 10 కొత్త పోలీస్ జిల్లాలు, 112 కొత్త పోలీస్‌స్టేషన్లు, 31 సర్కిల్ కార్యాలయాలు, 25 సబ్ డివిజన్ ఆఫీసులు ఏర్పాటు చేసింది. యూనిఫాం సర్వీస్ డెలివరీ కోసం దేశంలోనే తొలిసారిగా పోలీస్ శాఖలో పని విభజనతో 16 వర్టికల్స్‌గా పని విధానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఠాణాల్లో రిసెప్షన్ వ్యవస్థ ఏర్పాటు చేసింది. 56 రకాల సర్వీసుల కోసం రాష్ట్రస్థాయిలో టీఎస్ కాప్ యాప్‌ను తెచ్చింది.

రవాణా




అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులకు సంబంధించి టీఎస్‌ఆర్టీసీ, ఏపీఎస్‌ఆర్టీసీ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఏపీలో 1,61,258 కిలోమీటర్ల పరిధిలో 826 బస్సులను టీఎస్ ఆర్టీసీ తిప్పే అవకాశం లభించింది. ఆర్టీసీని నష్టాల ఊబి నుంచి బయటపడ వేసేందుకు కార్గో సేవలను ప్రారంభించారు. ఫలితంగా ఆర్టీసీకి రోజుకు రూ.20 లక్షలకుపైగా అదనపు ఆదాయం సమకూరుతున్నది. ఆర్టీసీ ఉద్యోగుల సంరక్షణకు డిపోల వారీగా సంక్షేమ కమిటీలను నియమించారు. ఇటీవలనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాల రిజిస్ట్రేషన్ తదితర రాయితీలను కల్పిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ట్రాక్టర్, ట్రాలీలకు రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేసింది.

రెవెన్యూ




భూముల రిజిస్ట్రేషన్ కోసం ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో ఇష్టా రాజ్యంగా రికార్డులు మార్చే సంస్కృతికి చెక్ పడింది. ఒకప్పుడు భూమి రిజిస్ట్రేషన్ జరగాలన్నా, హక్కుల మార్పిడి జరగాలన్నా రోజుల సమయం పట్టేది. పైరవీలు, అవినీతికి తావుండేది. కానీ ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత అరగంటలోనే రిజిస్ట్రేషన్, నిమిషాల వ్యవధిలోనే మ్యుటేషన్లు పూర్తవుతున్నాయి. అవినీతికి తెర పడింది.

పట్టణ, పురపాలక శాఖ



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో 52 మున్సిపాలిటీలు ఉండగా, కొత్తగా మరో 76 పురపాలక సంఘాలను ఏర్పాటు చేసింది. కార్పొరేషన్లు 6 మాత్రమే ఉండగా, ప్రభుత్వం మరో 7 మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్రంలో మున్సిపాలిటీల సంఖ్య 128కి, కార్పొరేషన్ల సంఖ్య 13కు పెరిగింది. మొత్తం పట్టణ స్థానిక సంస్థల సంఖ్య 141కు చేరింది. జీహెచ్‌ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం ఆస్తిపన్ను రాయితీ ఇచ్చింది. వాటర్ బోర్డులో కూడా నీటిపై పన్నును, వడ్డీని మాఫీ చేస్తూ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చింది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) పేరుతో ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేసింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పింది. వీధి వ్యాపారుల కోసం రాష్ట్రవ్యాప్తంగా స్ట్రీట్ వెండింగ్ జోన్లను ఏర్పాటు చేస్తున్నది. పట్టణాలు, నగరాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతులకు టీఎస్‌బీపాస్ విధానాన్ని ప్రవేశపెట్టింది. 75 గజాల్లో ఏడు మీటర్ల ఎత్తు వరకు నిర్మించే ఇండ్లకు ఎలాంటి అనుమతులు అవసరం లేదు. 600 గజాల వరకు ఇన్‌స్టంట్ విధానంలో అనుమతులను మంజూరు చేస్తున్నది. నీటి కాలుష్య నివారణ కోసం జీహెచ్‌ఎంసీతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌ఎస్‌టీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రతి వెయ్యి మందికి ఒక ప్రజా మరుగుదొడ్డి ఉండాలనే లక్ష్యంతో కొత్తగా 4,087 ప్రజా మరుగుదొడ్లను నిర్మిస్తున్నది.

పంచాయతీరాజ్



నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని 2018 సంవత్సరంలో తీసుకొచ్చారు. గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టాన్ని రూపొందిం చారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాలను పెంచారు. ప్రతి గ్రామా నికి ఒక ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను అందజే శారు. ప్రతి గ్రామానికీ పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం ఏర్పాటయ్యింది. మొక్కల పెంపకా నికి పంచాయతీరాజ్ చట్టంలో 10 శాతం నిధులను గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించారు.

పారిశ్రామిక రంగం




రాష్ట్రంలో టీఎస్‌ఐపాస్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు వేలాది పరిశ్ర మలు రాగా, రాష్ట్రానికి వాటి ద్వారా రూ. 3.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటితో 22.5 లక్షల మంది ఉద్యో గ, ఉపాధి అవకాశాలను పొందారు. ఇం డస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ద్వారా ఇప్పటి వరకు 334 చిన్న పరిశ్రమలను పునరుద్ధ రించారు. ముచ్చర్లలో 10,400 ఎకరా ల్లో అతిపెద్ద ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. డ్రోన్ పాలసీని ప్రారం భించిన మొదటి రాష్ట్రం తెలంగాణనే. వికారాబా ద్‌లో మెడిసిన్ ఫ్రమ్ స్కై ప్రారంభించారు. గుండె రవాణా కోసం గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తున్నారు. 9 ఉమ్మడి జిల్లాల్లో టీఎస్‌ఎఫ్‌పీ జోన్లు ఏర్పా టు చేస్తున్నది. గత ఏడాది 'తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికిల్, ఎనర్జీ స్టోరేజ్ పాలసీ'ని ప్రవేశపెట్టింది.

వైద్యం

వైద్యరంగాన్ని ఉమ్మడి పాలకులు అసలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు. దీంతో చిన్న జ్వరాలకే ప్రజలు ప్రాణాలు కోల్పోవా ల్సిన దుస్థితి ఉండగా, సీఎం కేసీఆర్ నేతృ త్వంలో రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వైద్యరంగం అనూహ్యంగా మెరుగుపడింది. నిరుపేదలకు ఉచితంగా 58 రకాల పరీక్షలు నిర్వహించేందుకు ప్రతి జిల్లా దవాఖానలో డయాగ్నొస్టిక్ హబ్‌లను నెలకొ ల్పారు. తెలంగాణ వచ్చేనాటికి 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండగా, రాష్ట్రం ఏర్పాట యిన వెంటనే 4 మెడికల్ కాలేజీలను ఏర్పా టు చేసింది. మారుమూల ప్రజలకు సైతం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ చేసేందుకు జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నది. దీంతో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య పెరిగి, స్థానిక కోటాలో తెలంగాణ విద్యార్థులకే లబ్ధి చేకూరుతున్నది. ఏఎన్‌ఎంల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వారి డిజిగ్నేషన్‌ను ఆఫీసర్లుగా మార్చారు. సాయం త్రం 6 తర్వాత కూడా పోస్ట్‌మార్టం చేసేలా నిబంధనలను సవరించారు.

సాగునీరు

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం సహా ఇతర ప్రాజెక్టుల నిర్వహణ కు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్, మొబైల్ యాప్ లను వస్సార్ ల్యాబ్స్ ఇప్పటికే రూపొందిం చింది. ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టడం, ప్రాజెక్టుల్లోకి పూడిక చేరకుండా నిరోధించా లనే సంకల్పంతో రాష్ట్రంలోని అన్ని వాగు లపై సుమారు 1,200 చెక్‌డ్యాంలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 625 చెక్‌డ్యాంల పనులు తుది దశకు చేరుకున్నాయి. మేజర్, మీడియం, సూక్ష్మస్థాయి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చారు. టెర్రిటో రియల్ కేంద్రంగా ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ఫలితంగా ఒక భారీ ప్రాజెక్టుకు ఇద్దరు లేదం టే ముగ్గురు చీఫ్ ఇంజినీర్లు అందుబాటు లోకి వచ్చారు. ప్రాజెక్టులు, పంపులు, కాల్వలు, తూముల నిర్వహణ బాధ్యతల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఒక ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను ఏర్పాటు చేశారు. చిన్నచిన్న మర మ్మతులు, అత్యవసర పనులకు ఈఎన్సీల అనుమతి లేకుండానే ఈఈ, డీఈల స్థాయి లోనే పనుల నిర్వహణకు మొత్తంగా అందరూ ఇంజినీర్లకు కలిపి ఏటా రూ.280 కోట్లకు పైగా కేటాయిస్తున్నారు.



## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు...



శంకరపట్నం/ కరీంనగర్/ నవంబర్ 11(అక్షరం న్యూస్) తెలంగాణ గ్రామీణ బ్యాంక్, శంకరపట్నం శాఖ 01.11.2023 రోజున నాబార్డ్ వారి సౌజన్యంతో కేశవపట్నం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతా అవహగన సదస్సు నిర్వహించారు.మేనేజర్ మాట్లాడుతు బ్యాంక్ వినియోగదారులు ఎవరు ఆర్థిక మోసాలకు గురికాకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఆన్లైన్ లావాదేవీలకు స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు తాగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.సైబర్ భద్రత పై పద్ధతులు,ఆర్థిక మోసలపై,డిజిటల్ సేవలపై అవగాహన,టీజీబీ ,రబీఐ , నాబార్డ్ ,గోయి పథకాలు పై అవగాహన చేశారు.పంట రుణమాఫీ పై అవగాహన కలిగించారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో అతి తక్కువ వడ్డీ అందిస్తున్నాం అని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ భవ్యశ్రీ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 1 (అక్షరం న్యూస్) గంగారం మండలం లో ని కామారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన పెనుక శంకర్ (45)పంటపోలానికి నీళ్ళు పెట్టాడానికి వెళ్లి కరెంట్ షాక్ కు గురయ్యాడు స్థానికులు గుర్తించి వెంటనే అతన్ని సమీపంలో ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికి అతను చనిపోయినట్లు గుర్తించించారు

## పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

అయిజ లో వాహనాలు తనిఖీ

అయిజ ఎస్సై నరేష్ కుమార్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్01/ అక్షరం న్యూస్:- పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు. అయిజ లో వాహనాలు తనిఖీ. అయిజ ఎస్సై నరేష్ కుమార్.అయిజ లో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. పట్టణం లో బుధవారం ఆయన వాహనాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ వాహనాల తనిఖీ విషయంలో ఎవ్వరికీ మినహాయింపు లేదని ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన అన్నారు. అనంతరం డబ్బు, మద్యం,ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. రూ.50వేలకు మించి తీసుకెళ్లే నగదుకు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీ లో కానిస్టేబుల్స్ వి రవి, శ్రీనువాలు,రాజు,కె రవి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## చదువు తోనే సమాజంలో గుర్తింపు...

**జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



నాగర్ కర్నూల్ నవంబర్ 1(అక్షరం న్యూస్)

విద్యార్థినిలు స్వీయ రక్షణతో పాటు, కష్టపడి చదివితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. అచ్చంపేట పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలికల బాల సదన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సందర్శించారు.గతంలో జిల్లా కలెక్టర్ సందర్శించిన బాలసదన్ లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు.బాలసదన్ లో చదువుతున్న ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ 43 మంది విద్యార్థినిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనలో చదువుతున్న బాలికలకు ఆధార్, కుల, ఆర్థిక ధ్రువీకరణ పత్రాలను అందించాలని అచ్చంపేట ఆర్డీవోను ఆదేశించారు.అమ్మాయిలు చేపట్టిన స్వీయ రక్షణ కార్యక్రమాలను వీక్షించారు. విద్యార్థిని లతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఆ తర్వాత వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బాలసదన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువుకొని, సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు అందిస్తున్న వసతులను, రోజువారి మెనూ ను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, అచ్చంపేట ఆర్డీఓ గోపిరామ్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ లక్ష్మణరావు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, అచ్చంపేట సిడిపిఓ దమయంతి, సఖి కోఆర్డినేటర్ సునీత, బాల సదన్ సూపరిండెంట్ భాగ్యలక్ష్మి, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన రంగపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):

భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ (మాదిగ) సంఘం సభ్యులు బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి లక్ష్మీ నరసింహా రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం సంఘ సభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాన్ని చల్మెడకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ దళితులకు చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని, రాబోయే రోజుల్లో లక్ష్మీనరసింహారావు గెలుపు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్, దళిత సంఘ నాయకులు బంగారు దీపక్, స్థానిక సంఘ సభ్యులు, కుమారస్వామి, గంగరాజు, ప్రసాద్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన- జడ్పీటిసి ఈసం రమ**



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/నవంబర్ 1(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో జంగాలపల్లి గ్రామం లోని అల్లెం శివ కృష్ణ ను ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే జాతీయ ప్రధాన మహిళా కార్యదర్శి డాక్టర్ ఎమ్మెల్యే అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించి న్నారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య జెడ్పిటిసి ఈసం రమ సురేష్ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వైస్ ఎంపీపీ వీరభద్ర పోతయ్య కిసాన్ సెల్ గంగారం మండల అధ్యక్షులు ధనసరి సారయ్య మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క గంగారం మండల యూత్ అధ్యక్షులు ముడిగె విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు ఈసం అశోక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కపల్లి సాంబయ్య దుర్గం శ్రీను దుర్గం సురేష్ సోషల్ మీడియా జనగాం కృష్ణస్వామి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్,అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించండి..నక్క చిరంజీవి



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 01,అక్షరం న్యూస్.

కార్మిక ఉద్యోగ సోదరీ సోదరుల్లారా!తెలంగాణ సాధకుడు కేసిఆర్ నాయకత్వంలో ప్రజల సగటు ఆదాయం పెరిగింది, మన రాష్ట్రం, దేశంలోనే అభివృద్ధి పథంలో అగ్రస్థానాన్ని చేరుకున్నది

వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మన రాష్ట్రం దేశానికే మార్గదర్శిగా నిలిచిందనీ, దీనికి కారణం కేసిఆర్ నాయకత్వమే అన్నారు,ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమానికి ధైర్యాన్ని ఇచ్చినది కేసిఆర్ , ఎల్ఐసి, రక్షణరంగం, విశాఖ స్టీల్, బ్యాంక్స్, రైల్వే, బీఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలను బీజెపి ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుంటే కేసిఆర్ ఈ ప్రైవేటీకరణను తీవ్రగా వ్యతిరేకించారు.కేసిఆర్ భీమా అసంఘటిత కార్మికులకు ధీమలా అసంఘటిత రంగ క్వారీ, ఇటుకబట్టి, ఇసుక, శాష్, హమాలీ, పెట్రోల్ బంక్, డెలివరీ బాయ్స్ లాంటి కార్మిక ఉద్యోగులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుంది,కుటుంబ యజమాని ఏ కారణం చేత మరణించిన రూ? 5 లక్షల బీమా లభిస్తుంది,అంగన్వాడీ టీచర్లకు రాష్ట్రం ఏర్పడ్డనాడు నెలకు 4,000/-లు ఉండగా నేడు రూ? 13,650/-లకు జీతాలు పెరిగాయి,మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన ఘనత కేసిఆర్ గారిది,అంగన్వాడీ ఆయాల జీతాలను 2,200/- ల నుండి రూ?7,800/- లకు పెంచారు. వర్కర్లకు 2,500/- ల నుండి రూ?3,000/-ల వరకు నెల ఇన్సెంటివ్ ఉండేది. నేడు నెలకు 9,900/-లకు పెంచారు. బి ఏ ఓ లకు తెలంగాణ రాకముందు వారి సమాఖ్య నుండి నెలకు 1,000/- మాత్రమే గౌరవ వేతనం వచ్చేవి. నేడు 8,000/- లు వచ్చే విధంగా, ఆర్ పి లకు నెలకు 9,000/-లు వచ్చే విధంగా నిర్ణయించారు. జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికులకు 8,000/- ల నుండి రూ? 19,500/- లకు, హెూంగార్డులకు 9,000/- ల నుండి 29,000/- ల వరకు, గ్రామ పంచాయితీ ఉద్యోగులకు 1,500/-ల నుండి రూ? 9,500/-లకు, మధ్యాహ్న భోజన వంటకార్మికులకు 1,000/- నుండి రూ? 3,000/- లకు జీతాలు పెంచటం జరిగింది, కార్మికులంతా ఏకమై బీఅర్ఎస్ ఎమ్మెల్యేల ను గెలిపించుకునే భాధ్యత మనదేనని పిలుపునిచ్చారు.

## విద్యార్థి, యువజన సమ్మేళనాన్ని విజయవంతం చేయండి...!

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):

బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే యువజన సమ్మేళనం కార్యక్రమ సన్నాహకల్లో భాగంగా బుధవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావులు విద్యార్థి, యువజన విభాగం నాయకులతో చర్చించారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసేందుకు విద్యార్థి, యువజన విభాగం నాయకులు కలసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మంద రాజేందర్, వనపట్ల సందీప్ రెడ్డి, నరేష్ పటేల్, అజయ్, పోతు అనిల్, బూర రాజశేఖర్, ముష్ణం జీవన్ గౌడ్, కడతాల వెంకటేష్, జిల్లా రాజు, ఉపేందర్,రాజేష్, చక్రాల వేణు, కసార్ల అరుణ్ కుమార్, పర్వతాల అంజి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పక్షోత్సవాల్లో సింగరేణి కంపెనీ లెవెల్లో ఏరియా హాస్పిటల్ కి ద్వితీయ బహుమతి



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 1/అక్షరం న్యూస్:

సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాలో భాగంగాబుధవారం సింగరేణి ఏరియా ఆసుపత్రినీ రక్షణ కమిటీ సందర్శించింది.గత ఏడాది (2022) రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఓహెచ్ఎస్(వృత్తి సంబంధిత వ్యాధులు) సెంటర్ ఏరియా ఆసుపత్రి ఆర్ జి.1 కంపెనీ లెవెల్ పోటీలలో ద్వితీయ బహుమతి గెలుపొందారు.షీల్డ్, సర్టిఫికేట్ ను క్వాలిటీ జిఎం కె.వి రావు, సేఫ్టీ జి ఎం ఎస్. సాంబయ్య చేతుల మీదుగా సింగరేణి ఏరియా ఆసుపత్రి డివై సీఎంఓ (అడ్మిన్) డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్,డాక్టర్లు అంబిక,మధు, సుమన్,ఓహెచ్ఎస్ టీమ్,వైద్య సిబ్బంది అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓ హెచ్ ఎస్ కన్వీనర్ కేవీ రావు, జిఎం సేఫ్టీ ఎస్. సాంబయ్య, ఓహెచ్ఎస్ కమిటీ మెంబెర్స్ హరి శంకర్,డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ శేషగిరి,ఏ ఎస్ ఓ బండి సత్యా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీస్ దాడులు



వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం/ నవంబర్ 1 అక్షరం న్యూస్/ మండలంలోని భోటిమీద తండాలో ఎక్సేంజ్ ఎస్ఐ సిబ్బందితో కలసి ఖానాపూర్ ఎస్ఐ తన సిబ్బందితో పక్క సమాచారంతో బోటి మీద తండాలో నిర్వహిస్తున్న గుడుంబా స్థావురాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సుమారుగా 15 డ్రమ్ముల్లో. 2000 లీటర్ల గుడుంబా పానకం స్వాధీనం చేసుకొని దాని నెల మట్టం చేశారు. గుడుంబా పానకం విలువ సుమారు 20.0000 రూపాయలు ఉంటుందని తెలిపారు వారిపై కేసు నమోదు చేశారు ఎవరైనా గుడుంబా పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ ఎస్సై.బి మాధవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ శాఖ ఎస్సై సీఐలు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు

## మీ బిడ్డను సంపుకుంటారా. సాదుకుంటారా...!

- **వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్.**
- **మీ బీసీ బిడ్డ కోసం కుల సంఘాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.**
- **ముదిరాజ్ కులస్తులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తగిన రీతిలో బుద్ధి చెప్పాలి.**
- **మూడు నెలల ముందు వచ్చే నాయకుడు కావాలా.. 30 సంవత్సరాలు కష్ట సుఖాల్లో ఉన్న నేను కావాలా ఒకసారి ప్రజలారా ఆలోచించండి.**
- **మద్యాన్ని డబ్బును విచ్చలవిడిగా పంచి గెలవాలని చూస్తున్నారు ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 01 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ, న్యూ అర్బన్ కాలనీ కుల సంఘాలను మరియు, మహాలక్ష్మి వీధిలో ఉన్నటువంటి ముదిరాజు కుల సంఘా సమావేశాలలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్.వేములవాడ పట్టణంలో ఉన్నటువంటి ఎక్కువ సంఘాల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మీ బిడ్డను అందుబాటులో ఉండే బిడ్డను నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని వేడుకున్నారు. మీరు మీ బిడ్డను చంపుకుంటారా సాదుకుంటారా మీ ఇష్టం మీకు సేవ చేయడానికి మీ ముందుకు వచ్చాను ఒక్క ఛాన్స్ ఇచ్చి చేతి గుర్తు పైన ఓటు వేయాలని వేడుకోవడం జరిగింది. ఆపద సంపదలో నీకు అందుబాటులో ఉండి సేవ చేసిన వ్యక్తిగా నన్ను ఆశీర్వదించాలని అధికార పార్టీ నుండి పోటీ చేస్తున్న వ్యక్తి ఒక్కసారి ఆలోచిస్తే ఈ ప్రాంతానికి కానీ ఇక్కడి ప్రజలకు గాని సంబంధం లేని వ్యక్తి ఇక్కడ పోటీ చేస్తున్నాడు కాబట్టి తగిన రీతిలో మీరు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన కుల సంఘ సభ్యులకు కోరారు. ధనాన్ని మధ్యను విచ్చలవిడిగా పంపిణీ చేసి గెలవాలని చూస్తున్నారు కాబట్టి మీరు ఓటు ద్వారా బుద్ధి చెప్పి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించవలసిందిగా చేతులు జోడించి వేడుకుంటున్నానని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజు కులస్తులను పట్టించుకున్న పాపన్న పోలేదని వారన్నారు. వేములవాడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వేములవాడ ఎంతో అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే వేములవాడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల తప్ప మళ్ళీ ఇలాంటి పనులు జరగలేదని అందుబాటులో ఉండే నాయకుడిని అప్పుడు గెలిపించుకోకపోవడం విదేశాల్లో ఉండే వ్యక్తిని గెలిపిస్తే వేములవాడ ఎలా అభివృద్ధి జరగక అభివృద్ధికి ఆమడ దూరంలో వేములవాడ ఉందని ఆయన అన్నారు పక్కన ఉన్నటువంటి సిరిసిల్ల ఎలాంటి అభివృద్ధి జరిగిందో వేములవాడ ఎలాంటి జరిగిందనేది ఒక్కసారి మీరు గమనిస్తే జీరో అనే మాట చెప్పవచ్చు. మూల వాగు మూసి నది గుడి చెరువు మురికి చేరువైంది. వీళ్లు ఏం అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు. హెూదాకు చిహ్నంగా ఎన్ని రోజులు ఎమ్మెల్యే పదవిని ఉపయోగించుకున్నారని దానికి తగ్గట్టు ఇలాంటి వేములవాడలో అభివృద్ధి చేయలేదని కాబట్టి ఇప్పుడు మూడు నెలల ముందు వచ్చే నాయకుడు కావాలా 30 సంవత్సరాలు మీకు ఆపద సంపద కష్టసుఖాల్లో ఉన్న నేను కావాలా ఒక్కసారి గమనించండి మళ్లీ వేములవాడ ప్రాంత ప్రజలు మోసపోవద్దు. ఈసారి ఒక్క ఛాన్స్ ఇచ్చి చేతి గుర్తుపైన ఓటు వేయాలని గెలిపించవలసిందిగా కోరుతున్నానని ఆయన అన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా-రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: 3వ డివిజన్ అన్నపూర్ణ కాలనిలో కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు తూము పద్మ, 3వ డివిజన్ అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో సుమారు100మంది కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకోని పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... రామగుండం ప్రాంతం పూర్తిగా సమస్యల గుండంగా మారిందాని, రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన స్థానిక శాసన సభ్యుడు దోపిడి పాలన చేస్తున్నడాని అన్నారు.. దళిత బందు, బిసి బందు, మైనారిటీ బందు, గృహలక్ష్మి అని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసారాని పేర్కొన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందాని అన్నారు.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డమీద గులాబి బొట్టు పెట్టబోతున్నాం

- మీ కడుపులో తలకాయ పెట్టి అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి
- శివాలయం సాక్షిగా చెబుతున్న మాదన్నపేట అభివృద్ధి కోసం కృషి చేస్తా
- ఢిల్లీకి రాజునైన మీ గ్రామాలకు కొడుకుగా ఉంటా
- కెసిఆర్ సంక్షేమ పథకాలు తెలంగాణకు శ్రీరామరక్ష
- శనిగరాన్ని మండల చేస్తా..



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్ /నవంబర్ 01 (అక్షరం న్యూస్ ):రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి హుజురాబాద్ గడ్డమీద గులాబి బొట్టు పెట్టబోతున్నామని ఎమ్మెల్సీ హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రచారాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు, అవ్వలకు బాపులకు దండం పెట్టి మీ కడుపుల తలకాయ పెట్టి మరీ అడుగుతున్న ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని కౌశిక్ రెడ్డి ప్రజలను వేడుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కమలాపూర్ మండలంలోని గోపాల్పూర్, శనిగరం, గూనిపర్తి గ్రామాల్లోఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నేను ఢిల్లీకి రాజుగా ఎదిగిన హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు కొడుకుగా ఉంటానని అన్నారు. నన్ను గెలిపించిన వెంటనే శనగరాన్ని మడలంగా చేస్తానని హామీ ఇచ్చారు. కమలాపూర్ మండలంలోని కొన్ని గ్రామాలకు కాలేశ్వరం నీళ్లు అందడం లేదని తాను శక్తి వంచన లేకుండా కృషిచేసి ఈ గ్రామాల్లోని ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ ఎన్నికల సందర్భంగా కొత్త మేనిఫెస్టోలో తెలంగాణ ప్రకటించారు.

## దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిపై దాడి అప్రజాస్వామికం...



- కాంగ్రెస్ పార్టీకి మరోసారి ఓటమి తప్పదని దాడి...
- జఫర్గడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు..

జనగామజిల్లా/జఫర్గడ్/ నవంబర్ 01/అక్షరం న్యూస్: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం జఫర్గడ్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రస్తుత జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అన్నం బ్రహ్మారెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ వారి ప్రోద్బలంతో దాడి చేసిన విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూన్నట్లు తెలిపారు.అసలు కాంగ్రెస్ అంటేనే కల్లోలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ రాజకీయాలు,హత్య రాజకీయాలు,హింసా రాజకీయాలు ఏ విధంగా జడలు విప్పి కరాల నృత్యం చేసాయో మనకు అందరికి తెలిసు,అధికారం కోసం అనేక అడ్డ దారులు తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీకి అది అందని ద్రాక్షేనని అర్థమైందన్నారు. చారిత్రా త్మకమైన తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో శాంతి యుతంగా నిర్వహించిన గొప్ప చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు.ఈ దాడి విషయంలో చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి కార్యాలయంలో మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎడ్ల వెంకట స్వామి,మండల పార్టీ అధ్యక్షులు పి.జయపాల్ రెడ్డి,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, కడియం పౌండేషన్ సభ్యులు,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, పిఏసీఎస్ వైస్ చైర్మన్ నర్సింగం, ఎండీ. ముజిబ్, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, శివయ్య వివిధ గ్రామాల సర్పంచ్లు గాదెపాక సువర్ణ అయోధ్య, పెద్ది రెడ్డి,అన్నెపు పద్మ అశోక్,మల్లయ్య,ఎంపీటీసీ దేవేందర్,వార్డ్ సభ్యులు కే.సారంగం గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్,కుల్ల రాజు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం మిత్రపక్షమైన ఓవైసీ

- మైనార్టీ వర్గానికి ద్రోహం చేశారు - డాలీ శర్మ, ఏఐసిసి అధికార ప్రతినిధి
- బిఆర్ఎస్ పార్టీలో 75% వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయి - డాలీ శర్మ
- రాజ్యసభ స్థానాలకు ఒక ముస్లిం నాయకుడిని కూడా నామినేట్ చేయని బిఆర్ఎస్. - డాలీ శర్మ



కరీంనగర్ జిల్లా బ్యూరో,01 నవంబర్ (అక్షరం న్యూస్) ఏఐసీసీ అధికార ప్రతినిధి కరీంనగర్,వరంగల్, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాల ఎఐసిసి మీడియా కన్వీనర్ డాలి శర్మ నేడు కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా డాలి శర్మ మాట్లాడుతూ.కేసీఆర్ ప్రభుత్వం మరియు వారి మిత్రపక్షం అని చెప్పుకునే ఓవైసి మైనారిటీ వర్గానికి ద్రోహం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల పెంపుదల నుంచి ముస్లిం యువకుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం వరకు, బిఆర్ ఎస్ మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ను ఖర్చు చేయడంలో విఫలమై, వక్ఫ్ భూములను ఆక్రమణకు పాల్పడినారు మైనారిటీలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి వారిని మరోసారి మోసం చేశారు. 1. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, 2014 మేనిఫెస్టలలో ప్రభుత్వ ఉద్యోగాలు మరియు విద్యాసంస్థల్లో ముస్లింల రిజర్వేషన్లను 4% నుండి 12%కి పెంచుతామని హామీ ఇచ్చారు మరియు ఈ హామీ పేరుకు మాత్రమే ఉంది అమలు కాలేదు.

2. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం లకు కేవలం 2 ఎమ్మెల్యే టికెట్లను మాత్రమే ఇచ్చింది మరియు రాజ్యసభ స్థానాలకు ఒక్క ముస్లిం నాయకుడిని కూడా నామినేట్ చేయడంలో విఫలమైంది బిఆర్ ఎస్ ముస్లిం వర్గానికి చెందిన ఒక్క వైస్ ఛాన్సలర్ను కూడా నియమించలేదు.

3. వక్ఫ్ బోర్డ్, ఫైనాన్స్ కార్పొరేషన్, హజ్ హౌస్ మరియు ఉర్దూ అకాడమీ వంటి మైనారిటీ సంస్థలలో వేలాది ఖాళీలున్నాయి. ముస్లిం సంక్షేమం కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు నిర్వహించుటలో సిబ్బంది కొరత నెలకొంది

4. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణాలు ఇవ్వకుండా ముస్లిం యువతను కేసీఆర్ మోసం చేశారు. 2015-16లో 1.53 లక్షల మంది నిరుద్యోగ ముస్లిం యువత చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించినారు. 2015-2016 నుంచి ప్రభుత్వం కొత్త దరఖాస్తులను స్వీకరించలేదు. 5. 75% వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయి. 2017 నుంచి వక్ఫ్ బోర్డు రికార్డుల గదికి తాళం వేసి ఉంది. న్యాయ వివాదాల్లో వేల ఎకరాల భూములు గల్లంతవుతున్నాయి, వక్ఫ్ బోర్డు రికార్డులను కోర్టుల్లో రుజువుగా సమర్పించలేక పోవడంతో రికార్డుల గదిని తెరవడానికి కేసీఆర్ ఇష్టపడడం లేదు. వక్ఫ్ భూముల ఆక్రమణలను సులభతరం చేసేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం 2017లో వాగ్దానం చేసి 5 సంవత్సరాల తర్వాత కూడా హైదరాబాద్లో ఇంటర్నేషనల్ ఇస్లామిక్ సెంటర్ను ఏర్పాటు చేయడంలో విఫలమైంది. మక్కా మసీదు పునరుద్ధరణ కోసం, కేటాయించిన రూ.లో 1% కంటే తక్కువ (రూ. 1.20 లక్షలు) . 2.35 కోట్లు ఖర్చు చేశారు.7. 24 మైనారిటీ ఇంజినీరింగ్ కాలేజీలు, 17 మైనారిటీ మేనేజ్మెంట్ కాలేజీలు మరియు 19 మైనారిటీ ఎంసిఎ మరియు 3 మైనారిటీ ఫార్మసీ కాలేజీలు మూసివేయ బడ్డాయి. బి ఆర్ ఎస్ ఫీస్ రీయింబర్స్మెంట్ అందించడంలో విఫలమైంది, ఇది మైనారిటీ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.

8. గత 9 సంవత్సరాలలో, మైనారిటీలకు 11.230 కోట్లు కేటాయించగా, అందులో సగం ఖర్చు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది.

గడిచిన తొమ్మిది సంవత్సరాలలో మైనారిటీల సంక్షేమం కోసం 11,230 కోట్లు కేటాయించవలసి ఉండగా ఈ విషయంపై విఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెంది కేవలం సగం బడ్జెట్ మాత్రమే కేటాయించడం జరిగింది కేవలం 35% అనగా 8581 కోట్ల రూపాయలు మాత్రమే మైనారిటీ సంక్షేమం వ్యవహారాల శాఖకు సంబంధించిన సిబ్బంది జీతభత్యాలు ఇతర నిర్వహణ ఖర్చులకోసం ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు రహెమత్ హుస్సేన్, సమ్మద్ నవాబ్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు చర్ల పద్మ, మైనారిటీ నేతలు ఎస్. ఏ. మోసిన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ కమ్రుద్దీన్, సాత్విక, సిరికొండ శివప్రసాద్, కుర్ర పోచయ్య, పోరండ్ల రమేష్, షబానా, కవిత లావణ్య సత్య ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్. ..

- దళిత బంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు.
- సీఎం కేసీఆర్ బుణం తీర్చకోవాలి... కారు గుర్తుకు ఓటు వేసి దీవించాలి.
- రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 1/ అక్షరం న్యూస్‌బీ

దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న చేస్తున్న ఏకైక సీఎం కెసిఆర్ ని ... దళితుల అభివృద్ధి కోసం సంపన్నవర్గాల తరహాలో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాలని గొప్ప ఆలోచన చేసిదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో పది లక్షల రూపాయల నగదు బదిలీ పథకాన్ని దళిత బంధును ప్రవేశపెట్టి దళిత అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా చెపట్టిన ర్యాలి లో రామగుండం శాసనసభ్యులు కోరు కంటి చందర్, రామగుండం నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దళితులు సమాజంలో గొప్పగా జీవించాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా పేద దళిత కుటుంబాలలో వెలుగులు నిండాయాని వారు సమాజంలో సంపన్నులుగా ఎదిగేందుకు ఈ పథకం దోహదపడుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. నూతనంగా నిర్మాణం చేసిన తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు సీఎం కేసీఆర్ నామకరణం చేశారని అదే విధంగా 143 అడుగుల అతి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసం చేసే విధంగా కుట్రలు పన్నుతున్నరని చెప్పారు. దళిత బహుజన విభజిస్తూ ప్రతిపక్ష పార్టీలు కుట్రపూరితంగా మాట్లాడుతున్నాయని వారి మాటలను నమ్మవద్దని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో దళిత బహుజనులు అందరూ ఒక తాటిపైకి వచ్చి మంచి చేసే ప్రభుత్వాన్ని మంచి చేసిన నాయకున్ని దివించాలని... సీఎం కేసీఆర్ రుణం తీసుకోవాలని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఈ కార్యక్రమం రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం దళిత సంఘాల జాయింట్ కమిటీ అధ్యక్షులు మైస రాజేష్ బోంకూరి మధు కొంకటి లక్ష్మన్ న్యాతరి రాయమల్లు మంథని లింగయ్య కాంపెల్లి సతీశ్ బుడిద మహేందర్ దూబాసి బొందయ్య అర్నకొండ వెంకటేశ్వర్లు వడ్డెపల్లి శంకర్ రాసపెల్లి రవికుమార్ కల్వల రాజేష్ గద్దల శశి భూషన్ శనిగరపు రామస్వామి పెగడపల్లి నారాయణ కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి బీ.ఆర్.ఎస్ నాయకులు మాదాసు రామమూర్తి జహిద్ పాషా నారాయణదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు.




## కురుమ యువ చైతన్య సమితి పోస్టర్ ఆవిష్కరణ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 1 :

కురుమ యువ చైతన్య సమితి జనగామ జిల్లా అధ్యక్షులు పెర్నే రవి కురుమ ఆధ్వర్యంలో నవంబర్ 8వ తారీఖున జనగామ జిల్లాలో జరగబోయే కురుమ యువ చైతన్య సమితి 4వ ఆవిర్భావ సభ వాల్ వాల్ పోస్టర్ను జిల్లా కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షుడు పేర్నే రవి కుర్మ మాట్లాడుతూ కురుమల హక్కులకై అహర్నిశలు పోరాడే మన కేవైసీఎస్ నాయకులు సైనికులు అందరూ వేలాది మందిగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ నాయకులు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్పకురుమ మాట్లాడుతూ కురుమలు అన్ని రంగాల్లో ఉండాలని రాబోయే కాలంలో పాలిత వర్గంగా మారాలని, సైనికులు వేలాది మందిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు,కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేర్ని ఉషారవి కురుమ, జనగామ కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు బాల్ది మల్లేశం కురుమ, రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ కురుమ, పరిడే సత్యనారాయణ ,కేమిడి ఉపేందర్ , గొరిగే ఇస్తారి ,కురుమ ,మేకల మల్లేష్, మాల్ల రాజు కురుమ, మాల్ల వీరస్వామి, శ్రీనివాస్ కురుమ, నాకీర్త వీరస్వామి, ఐల రమేష్, నకిర్త వినయ్, పృద్వి, బర్ల అనిల్ కుమార్ కురుమ, గుత్తి మధు, నకిర్త హరీష్, బాల్దే శ్రీను, జయ బిక్షపతి, పేర్ని కార్తీక్, గవ్వల సత్తయ్య తో పాటు కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ లో చేరికలు

ఒడిసిఎంస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 01/అక్షరం న్యూస్ :- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో ఇరు పార్టీ ల నాయకులు ఒడిసి ఎంస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు,బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి, కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీని యర్ నాయకులు గుండం ఉపసర్పంచ్ కొట్టె నాగేష్, వైఎస్ఆర్ పార్టీ కి చెందిన కొత్తగూడ మండల అధ్యక్షులు ముడిక సంతోష్ యాదవ్, కోనాపురం గ్రామం నుండి కాంగ్రెస్ మండల నాయకులు కొమ్మణబోయిన ఏలెందర్ లు ఆయా పార్టీల కు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు,టిఎస్ రెడ్కో చైర్మన్ ఎరువా సతీష్ రెడ్డి సమక్షంలో చేరారు,ఎరువా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి ఫలాలు, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పార్టీ మేనిపెస్టో ను చూసి కొత్తగూడ మండల అభివృద్ధి ముఖ్యమని బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యం గా భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు,ఈ కార్య క్రమం లో బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మాణ బోయిన వేణు యాద వ్,గుండంపల్లి సర్పంచ్ గట్టి బాబు,కావటి రాంబాబు,మైదం ఉత్తరయ్య, గ్రామ కమిటీ అధ్య క్షులు మండల ఉపధ్యక్షులు కంది అనిల్ రెడ్డి,దానం నారా యణ, వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, సోసైటీ డైరెక్టర్ బొల్లం మమత రామ్మోహన్,రేణ్యా తండా సర్పంచ్ బానోత్ రమేష్ రాథోడ్,కోనాపురం ఉప సర్పం చ్ తక్కలపల్లి దేవేందర్ రావు, పోగుల్లపల్లి క్లస్టర్ ఇంచార్జ్ బానోత్ వీరన్న,అంబటి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీయుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి...

- రాజకీయ పార్టీలకు అతీతంగా పద్మశాలీలు తరలి రావాలి.
- హిందూ సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేష్



రాజన్న సిరిసిల్ల టౌన్/ నవంబర్ 01 (అక్షరం న్యూస్) :

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నవంబర్ 2న నిర్వహించే పద్మశాలీయుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని పద్మశాలి యువ నాయకులు, హిందూ సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పత్తిపాక సురేష్ కోరారు. బుధవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశాలీయులకు రాజకీయంగా గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన స్ఫూర్తితో రాజకీయాల్లో యువత ప్రయాణించాలని ఆయన స్ఫూర్తి తో సిరిసిల్ల ఎన్నికల బరిలో ఉంటున్నాని, పద్మశాలీల ఆత్మగౌరవ నినాదంగా ప్రజల ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కోరుట్లలో నిర్వహించిన పద్మశాలీల ఆత్మగౌరవ సభ విజయవంతం చేసిన మాదిరిగానే రేపు జరిగే సభను రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరై చైతన్యవంతం కావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ క్రమంలోని పద్మశాలీయుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మశాలీయుల ఆత్మగౌరవం సభలో పద్మశాలి ప్రముఖులు దాసు సురేష్, రాపోలు వీర మోహన్, వాసాల లక్ష్మీనారాయణ, జక్కని సంజయ్ కుమార్, గుజ్జే రాజేశ్వరి, తార, వేదశ్రీలు ముఖ్యఅతిథిగా గాజుల బాలయ్య, గోలి వెంకటరమణ, కాముని వనిత గౌరవ అతిథులుగా సదస్సుకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆత్మగౌరవ సభకు సిరిసిల్ల నియోజకవర్గం అన్ని ప్రాంతాల నుండి భారీ సంఖ్య లో పద్మశాలిఆత్మ బంధువులుహాజరై విజయవంతంచేయాలని పత్తిపాక సురేష్ కోరారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడే వామపక్ష పార్టీలకే మనం మద్దతిద్దాం ...సిఐటియు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 1 /అక్షరం న్యూస్ : సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాలలో సిఐటియు అనుబంధ రంగాలుగా ఉన్న శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్,

టైల్స్ అండ్ మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ పట్టణ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా. ఈ సమావేశాలలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు అండగా ఉంటూ ,అండగా నిలుస్తున్న నిరంతరం కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల హక్కుల కొరకు పోరాడుతున్న వామపక్ష అభ్యర్థులకు పార్టీలకు కార్మికులు మద్దతుగా నిలవాలని నిన్నటి వరకు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ భవన నిర్మాణ కార్మికులకు చేసిందేమీ లేదని ప్రతి కార్మికుడికి ఇస్తానన్న మోటార్ సైకిల్ కూడా ఈరోజు వరకు ఇవ్వలేదని కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా మాయమాటలతో మరోసారి బి ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీలు కార్మికులను మోసం చేయడానికి మాయమాటలతో మన ముందుకు వస్తున్నాయని దీన్ని కార్మిక వర్గం మొత్తం ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని కార్మిక హక్కులు కాలరాస్తున్న బూర్జువ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు ప్రశ్నించే గొంతులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని భద్రాచలం నియోజవర్గంలో సిపిఎం అభ్యర్థి పోటీ చేస్తున్నందున కార్మికులందరూ పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు లి ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక ,పట్టణ నాయకులు జి లక్ష్మీకాంత్ ,పి సంతోష్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మధుసూదనాచారి, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, గౌరవ అధ్యక్షులు నరసింహ చారి, గౌరవ సలహాదారులు బొడ్డోజు శ్రీను, నాయకులు కడార్ల రాము ,చాట్ల శ్రీను, సత్యనారాయణ ,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణు, ఉపాధ్యక్షులు ఎన్ ప్రసాద్ ,కోశాధికారి పవన్ కుమార్ ,సహాయ కార్యదర్శిలు ఎస్కే అబ్దుల్లా ,బి సునీల్ కుమార్, టైల్స్ అండ్ మార్బుల్స్ యూనియన్ కార్యదర్శి ఎల్ సురేష్, ఉపాధ్యక్షులు చంటి,కోశాధికారి పి ప్రసాద్ ,సహాయ కార్యదర్శి కాజా ,తదితరులు పాల్గొన్నారులి

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం : కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుదవారం శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కస్తూరి నరేందర్ ను ఎట్టి పరిస్థితుల్లోనైనా అసెంబ్లీకి పంపిస్తామని ప్రతిజ్ఞ పూనామన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కస్తూరి నరేందర్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మహేందర్ ముదిరాజ్, కార్యదర్శి శంషాబాద్ మండల్, జల్పల్లి నరేందర్ టిపిసిసి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు, సంజయ్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ మున్సిపల్ అధ్యక్షులు, కోటేశ్వర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు, సులోచన డిసిసి అధికార ప్రతినిధి, బొబ్బిలి శేఖర్ ,శంషుద్దీన్, ఫక్రుద్దీన్ అలీ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భావం

**104వ ఆవిర్భావ సభ లో వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వీరభద్రం.**




గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 1/అక్షరం న్యూస్:

కార్మికుల హక్కుల సంఘం గా ఏఐటియుసి 104 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిందని,నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న హక్కులు,చట్టాలు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే.వీరభద్రం అన్నారు.మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటీయూసి 104 వ ఆవిర్భావ దినోత్సవ సభ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పీడిత జన కార్మిక బంధువుగా దేశంలోనే ప్రప్రథమంగా ఏఐటీయూసీ యూనియన్ ఆవిర్భవించిందని ఆయన అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గానికి చట్టాలు అవసరమని గ్రహించి కార్మిక చట్టాలను భారత పార్లమెంటులో ఆమోదింపజేసేందుకు ఏఐటీయూసీ కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థను ప్రభుత్వ రంగ సంస్థగా మార్చడంలో కీలకపాత్ర పోషించిందని. ట్రేడ్ యూనియన్ ఆక్ట్ కావచ్చు, పారిశ్రామిక వివాదాల చట్టం కావచ్చు ,పేమెంట్ ఆఫ్ వేజెస్ ఆక్ట్ కావచ్చు, వర్క్ మెన్ కాంపెన్సేషన్ ఆక్ట్ కావచ్చు ఇలాంటి ఎన్నో కార్మిక చట్టాలు తయారు చేయడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. ఈ దేశంలో బొగ్గు గనుల జాతీయకరణ, బ్యాంకుల జాతీయకరణ, మరియు భారత దేశ ఆర్థిక వ్యవస్థకి గుదిబండ లాగా ఉన్నటువంటి రాజభరణాల రద్దుతో దేశంలో జరిగిన భారీ మార్పులలో ఏఐటియుసి కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు అలాగే సింగరేణి విషయానికి వస్తే తెలంగాణ సాయుధ పోరాట వారసత్వంతో ఏర్పాటైన ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మిక వర్గం కొరకు ప్రాణ త్యాగాలు చేసిందని, ఏఐటీయూసీ పోరాట ఫలితంగా గని కార్మికులకు శాశ్వత హక్కులు సాధించబడ్డాయని, లాభాల్లో వాటా ,దీపావళి బోనస్, దసరా అడ్వాన్స్ ,కార్మికుల పెన్షన్ మరియు రఘునాథరెడ్డి అవార్డుల ద్వారా కార్మిక వర్గానికి ఏనలేని హక్కులు సాధించి చేసింది.వందలాది అగ్రిమెంట్ల చేయడం ద్వారా గని కార్మికులకు, ఏఐటియుసికి విడదీయరాని బంధం ఏర్పడిందని, అమరవీరుల త్యాగాలు, రక్తతర్పణంతో పేనవేసుకుపోయిన ఏఐటీయూసీ చరిత్రను గని కార్మికులు ఏనాడు మరిచిపోయే పరిస్థితి లేరని,

హక్కుల యూనియన్ ఏఐటియుసి ఆవిర్భవించి నేటికీ 104 సంవత్సరాలు గడుస్తుంది.ప్రస్తుత ప్రభుత్వాలు ఏఐటీయూసీ నాయకత్వాన సాధించిన హక్కులన్నీ కాలగర్భంలో కలపాలనే దురుద్దేశంతో పనిచేస్తున్నాయి. చట్టాలను సవరించడం ద్వారా కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేయాలని లక్ష్యంతో ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. ఇలాంటి క్రమంలో కార్మికులు సంఘటితంగా ప్రభుత్వాలపై దండెత్తి అమరవీరులు సాధించిన ఈ హక్కులను కాపాడుకునే బాధ్యతను తీసుకోవాలని ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపు నిస్తుందని ఆయన తెలిపారు.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకే అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వర్కర్స్ యూనియన్ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కే.స్వామి, ఆరెల్లి పోషం లు మాట్లాడగా, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, గోసిక మోహన్,కే.కనకరాజు, ఎం.ఎ.గౌస్ తో పాటు ఆయా గనులు, డిపార్ట్మెంట్లు ఓసిపి 5 కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పక్క రైతు వ్యతిరేక ప్రభుత్వం.. బీఆర్ఎస్ ప్రభుత్వమే..!

- బిజెపికి ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి
- పదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 1 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పక్క రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సిరిసిల్ల పట్టణ పదవ వార్డు చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. 2018 సంవత్సరము లోపు లక్ష రూపాయల రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేస్తా అని హామీ ఇచ్చి, ఇప్పటివరకు పూర్తిగా రుణమాఫీ చేయకుండా రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రుణం రెన్యువల్ చేసే క్రమంలో లక్ష లోపు ఉన్న రుణం ఇంకా మాఫీ కాలేదని త్వరలో అవుతుందని బ్యాంకు అధికారులు చెబుతున్నారనీ దీనిపై రైతులు గత రెండు నెలల నుంచి బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారనీ అన్నారు . అయినా ఇంతవరకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోలేకపోయిందనీ రైతుబంధు ఇస్తున్నాను అని చెప్పే ఈ ప్రభుత్వం వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు, చెట్లు పుట్టలకు,పెత్తందారులకు రైతుబంధు సొమ్ము అక్రమంగా కట్టబెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. నిజంగా రైతు సంక్షేమమే మీ ముఖ్య ఉద్దేశము అయితే ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న సన్నకారు కౌలు రైతులకు రైతుబంధు ఇచ్చి మీ చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న మల్లారెడ్డి స్వయంగా చెప్పిన మాటలు 600 ఎకరాల భూమి ఉందనీ దీనికి గాను ఆరువై లక్షల రూపాయల రైతుబంధు వస్తుందని ఆరోపించారు. ఈ విధంగా పెత్తందారులకు భూస్వాములకు రైతుబంధు పేరిట అక్రమంగా దోచిపెట్టే ప్రయత్నం చేస్తుంది. కేవలం రైతుబంధు ఒకటే ఇచ్చి ఇదివరకు ఉన్న అన్ని సబ్సిడీలు, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పంట నష్టపరిహారం వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ, డ్రిప్పు ఇరిగేషన్ మైక్రో ఇరిగేషన్ వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహకాలకు గండి కొట్టి కేవలం రైతుబంధు మాత్రమే ఇచ్చి మోసం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. రైతులను ఉద్ధరిస్తామని వారి సంక్షేమం కోసం రైతుబంధు సమన్వయ సమితిలు ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వం ఈరోజు అవి ఎక్కడ ఉన్నాయో ఎవరికి తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణలో 2601 రైతు వేదిక నిర్మిస్తే ఈరోజు వాటి ఉపయోగం లేకుండా పోయిందనీ ఇలా టిఆర్ఎస్ చెప్పేది ఒకటి చేసేది మరొకటనీ తెలంగాణ వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు మన బతుకులు బాగుపడలేదన్నారు. మన చదువుకున్న బిడ్డలు నిరుద్యోగులుగానే ఉన్నారనీ ఎన్నో ఆశలు చూపి అందలమెక్కిన ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలను మోసం చేసింది కాబట్టి ఈ రాబోయే ఎన్నికల్లో రైతులు ఇతర వర్గాలకు చెందిన ప్రజలందరూ బిజెపి కి ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపి తెలంగాణలో బిజెపి నాయకత్వంలో గల రైతు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రైతులకు పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 1/ అక్షరం న్యూస్: స్థానిక టీఎన్జీవో భద్రాచలం కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఎమ్మార్పీఎస్ భద్రాచలం పట్టణ అధ్యక్షుడు పుట్టబంజర ప్రకాష్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ.మహాజన నేత మందకృష్ణ మాది ఆదేశాల మేరకు నవంబర్ 11 జరుగు మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయడానికై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ప్రచారం మరియు జన సమీకరణ కోసం నియోజకవర్గ ఇన్చార్జిల బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జిగా వంగూరు ఆనందరావు మాదిగ, అశ్వరావుపేట నియోజకవర్గం ఇన్చార్జిగా కోలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ, పినపాక నియోజకవర్గం ఇన్చార్జిగా దేవంగి రమణయ్య మాదిగ, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా అలవాలరాజా మాదిగ, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జిగా ఇసంపల్లి కృష్ణ మాదిగలను నియమించడం జరిగింది. ఈ నియోజకవర్గ ఇన్చార్జి బృందం సభ్యులంతా కలిసికట్టుగా తమ నియోజకవర్గ పరిధిలోని ప్రతిబస్తీ, ప్రతి కాలనీ, ప్రతి గ్రామానికి వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించి జన సమీకరణ కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మచ్చ వీర్రాజు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఇసుకల కొండయ్య మాదిగ, అలవాల సతీష్ మాదిగ, దేపంగి రామచంద్ర మాదిగ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, కనుక శ్రీనివాస్ మాదిగ, బొక్క రాంబాబు మాదిగ, తోకల దుర్గ ప్రసాద్ మాదిగ, బొడ్డు సత్యనారాయణ, మూయిని శివ మాదిగ, కారుమంచి సతీష్ మాదిగ, పింగిలి నాగరాజు మాదిగ, కోట రవి మాదిగ, మురికిపూడి రాజు మాదిగ, మహిళా సమైక్య నాయకులు మేకల లత, తెల్లం సమ్మక్క, మిర్యాల రమాదేవి, ఏర్పుల సూర్యవంశం, గుండె సుహాసిని, చిప్పనపల్లి సమత, కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్ రెడ్డికి ప్రజధారణ ఉన్నది- భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 01(అక్షరం న్యూస్) దుబ్బాక మండలం గోసనుపల్లి, రగోతంపల్లి గ్రామలలో ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఎల్లు రవీందర్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, మరియు గ్రామ ఎంపీటీసీ పోలాబోయిన లక్ష్మి నారా గౌడ్,తిమ్మాపూర్ ఎంపీటీసీ మాధవి రెడ్డి,మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ మైనారిటీ మండల అధ్యక్షులు మాక్బుల్ హుస్సేన్ గ్రామ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పింఛన్ లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంద్, రైతు బీమా వంటి పథకాలను ప్రజలందరికీ వివరిస్తూ కొత్త ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.ప్రజలు పూర్తిగా బిఆర్ఎస్ కే మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి ఆర్ ఎస్ నాయకులు మూర్తి కరుణాకర్ రెడ్డి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేద్దాం

- సిరిసిల్లలో కషాయం జెండా ఎగురవేద్దాం
- ఎన్నికల ప్రచారంలో భాగంగా
- బిజెపి అభ్యర్థి రాణి రుద్రమదేవి




రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-01 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల గెలుపు కోసం సమిష్టిగా పనిచేసి కాషాయ జెండా ఎగురవేద్దామని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి విలేకరుల సమావేశం లో మాట్లాడారు.

తాను సిరిసిల్లలో పుట్టక పోయిన ఈ ప్రాంత ప్రజలతో మంచి బంధాలు ఉన్నా యనీ, ఒక ఆడబిడ్డగా ఆదరించారన్నారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థి కావచ్చు, కానీ ప్రతి ఒక్క కార్యకర్త కూడా ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి గెలిపించాలన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దేశం కోసం ధర్మం కోసం పాటుపడతారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు సిరిసిల్ల బరిలో ఉన్నానని అన్నారు. సిరిసిల్లలో అవినీతి పాలన అంతమొందిస్తామన్నారు. తెలంగాణ ప్రజలు మోడీ నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని, తనకు సిరిసిల్ల నుంచి పోటీ చేసే అవకాశం పార్టీ ఇచ్చిందన్నారు. ఎల్లారెడ్డి పెట్లో బిజెపి కార్యకర్తలపై దాడులు జరిగిన విషయం మీకు తెలిసిందే, వీరికి నేను అండగా నిలచిన సంగతి మీకు తెలిసిందేఅన్నారు. వారి పార్టీ నాయకులపై నమ్మకం లేక బీజేపీ నాయకుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ తమ పార్టీలోకి వస్తే పైసలు ఇస్తామని మభ్యపెడుతున్నాయని తెలిపారు. ఓటమి భయంతో కేటీఆర్ ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. స్వామి వివేకానంద చెప్పిన ఒక వంద మంది కలిసి ప్రపంచాన్నే జయించ వచ్చు అనే సూక్తితో మనం సిరిసిల్లలో కషాయం జెండా ఎగురవేద్దామన్నారు. తనకు అవకాశమిచ్చిన కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు . సిరిసిల్ల బీజేపీ నాయకులు, కార్యకర్తల అండదండలతో ప్రచారాన్ని ప్రారంభించి, సిరిసిల్ల గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తనపై ఉండాలని కోరుకున్నారు. ప్రతి కార్యకర్త సహాయసహకారాలు అందించా లని అభ్యర్థించారు.ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తే అభివృద్ధి అంటరాని సిరిసిల్లలలో ఇలాంటివి ఏమీ లేదన్నారు. లక్ష్మీ నివాసం ఉన్న సిరిసిల్లను లిక్కర్ సిరిసిల్లగా మార్చారని మండిపడ్డారు.

బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అధికారంలోకి వస్తే బీసిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు. బిజెపి కేటాయించిన సీట్లలో 19 సీట్లు మహిళాలకే కేటాయిం చారని, ఏ పార్టీ అయినా కేటాయించారా? కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. ఈ నెల 4వ తేదీ నుండి గడప గడప ప్రచారాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మీరందరు నాకు అండగా నేను మీకు అండగా ఉంటూ ముందుకు పోయి కాషాయ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చా రు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వారికే అద్దె చెల్లించాలి



ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్1/ అక్షరం న్యూస్:-

మండల కేంద్రంలోని టీఎస్ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఉన్న దుకాణ సముదాయ యజమానులు నెలవారి అద్దెలు ఆర్టీసీ వారికే చెల్లించాలని భద్రాచలం డిపో మేనేజర్ రామా రావు అన్నారు.అద్దె చెల్లింపు వివాదంపై ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆదేశాలతో బుధవారం మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలోని దుకాణ సముదాయ వ్యాపారులతో మాట్లా డారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో డిఎం రామారావు మాట్లా డుతూ..ప్రయాణ ప్రాంగణంలోని దుకాణ సము దాయాలపై ఎటువంటి కోర్టు వివాదాలు లేవని అన్నారు.దేవస్థానంకు చెందిన కొంతమంది వ్యక్తులు అద్దెలు చెల్లించాలని,దుకాణదారు లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరో పించారు.వెంకటాపురం మండల కేంద్రంలో 1985 వ సంవత్సరంలో దేవాదాయ శాఖ నుండి ఏపీఎస్ఆర్టీసీ రెండు ఎకరాల 30 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వపరంగా డబ్బులు చెల్లింపు చేయడం జరిగిందన్నారు.ఆర్టీసీ వద్ద సంబంధిత పత్రాలు భద్రంగా ఉన్నాయన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ స్టేషన్ ప్రజల ఆస్తి అన్నారు.బస్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న దుకాణ సముదాయాలతో వచ్చిన ఆదాయాన్ని ప్రజా సౌకర్యాల కల్పనకు,ప్రయాణి కులకు రవాణా సౌకర్యం కొరకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.కేసులపేరుతో దుకాణ దారులను అద్దెలు చెల్లించ వద్దంటూ బెదిరింపు లకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ప్రయాణ ప్రాంగణానికి సంబంధించిన పత్రాలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు.ఆర్టీసీ సంబంధించిన ఆస్తులు ప్రజల ఆస్తులు అన్నారు.వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రయాణికులకు, ప్రజలకు ఉందన్నారు. ఆర్టీసీ ఆస్తులను కాపాడడంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.సమావేశంలో ఖమ్మం పిఓ రామ్మోహన్రావు,బాలస్వామి ,అధికారులు దామోదర్ రెడ్డి,భద్రాచలం బస్ స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు,వెంకటాపురం కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై..స్పష్టమైన హామీ ఇచ్చిన అభ్యర్థికే మా మద్దతు...

**ప్రజాసంఘాల జేఏసీ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 1/ అక్షరం న్యూస్ :పట్టణంలోని హరిత హొటల్ నందు ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం సమావేశం ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సుధాకర్ రావు, అర్థ వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భూ విస్తీర్ణలో 8 మండలాలు సువిషాలమైన విస్తీర్ణం కలిగిన ప్రాంతంగా ఆదివాసి దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలు వ్యాపార సమూహాలతో, వ్యవసాయ సాగు బడికి ఈ ప్రాంతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేరుగాంచిన ప్రాంతంగా ఉన్నది అంతేకాకుండా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలకు జీవనమనగనకు భద్రాచలం కేంద్ర బిందువుగా వెలుగొందిందని అటువంటి భద్రాచలాన్ని విభజన అనంతరం భద్రాచలం రూరల్ మండలాలు అయినటువంటి కూనవరం, వీఆర్ పురం, చింతూరు ,మండలాలు కోల్పోవడం వలన భద్రాచలం పట్టణం వరకు మిగిలిందని చెత్త పోసేందుకు కూడా భూమి లేకుండా చేశారని అందుకనే ప్రజాసంఘాల జేఏసీ ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలని భద్రాచలం అభివృద్ధిపై ఇప్పటివరకు అనేక రాజకీయ పార్టీ ఎమ్మెల్యేలు అనాలోచిత నిర్ణయాల వలన భద్రాచలం పూర్తిగా నష్టపోయిందని , ఈనెల జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై స్పష్టమైన హామీ ప్రకటించిన వారికిఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజా సంఘాల జేఏసీ భద్రాచలం నియోజకవర్గం మద్దతు ఇస్తామని తెలిపారు ఈ సమావేశంలో పెట్టం రాజు,కనకం రాంప్రసాద్, కొమ్ము శ్రీనివాస్, పూస శ్రీనివాస్, చీదరగడ్డ శేఖర్, బొక్క పున్నయ్య, గాడిద రాఘవులు , కోగిల గాంధీ, పాల్గొన్నారు

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి..

**పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలి.**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన...**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/నవంబర్ 1 /అక్షరం న్యూస్ : పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురహంకార దాడులను వెంటనే ఆపాలని పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించటం జరిగింది.

ఈ సందర్భంగా ఐద్వా నాయకులు ఉస్తెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డంస్వామిలు మాట్లాడారు. వారు మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురహంకార దాడులు కారణంగా అమాయక ప్రజలు వేలాదిగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి దాని సార్వభౌమాత్వాన్ని కాపాడాలని వారు కోరారు. గత అనేక సంవత్సరాలుగా తమ దేశంకోసం పోరాడుతున్న పాలాస్తినాకు ప్రపంచ దేశాలు అండగా నిలవాలని అన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలంటూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేశాయని ఇందులో భారత ప్రభుత్వం దూరంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇజ్రాయిల్ దాడులలో అనేకమంది చిన్నారులు అనాధలుగా మిగిలిపోతున్నారని, ఆకలి కేకలతో అక్కడ ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో బతుకుతున్నారని వారికి ప్రపంచ దేశాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుఖ్య రమేష్, పట్టణ కో కన్వీనర్ ఎం రేణుక, పట్టణ నాయకులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, లక్ష్మణ్, ఐద్వా జిల్లా నాయకులు యన్.లీలావతి, బి కుసుమ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సంద్ర భూపేంద్ర, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## చౌకబారు రాజకీయాలు చేయొద్దు..

**సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 1/ అక్షరం న్యూస్ : బి ఆర్ ఎస్ నాయకులు చౌకబారు రాజకీయాలు చేయవద్దని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి హితవు పలికారు. సుభాష్ నగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలను మభ్యపెడుతూ మాయమాటలు చెబుతూ, భ్రమలకు గురి చేస్తూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని స్వామి విమర్శించారు. కుల సంఘం మీటింగుకు వచ్చిన సిపిఎం కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలో చేరారని ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో భద్రాచలం పట్టణానికి ఏమి చేయలేదని అది పట్టణ ప్రజలందరికీ తెలుసునని గుర్తు చేశారు. విలువలు లేని వారిని, పోరాడలేని వారిని ఓడించి అనునిత్యం ప్రజలకు అండగా నిలిచే సిపిఎం ను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.కడవరకు సిపిఎంతోనే. కుమారస్వామి కుల సంఘం మీటింగ్ కు పిలిచి కండవాలు కప్పారు కుల సంఘం మీటింగ్ కు హాజరైన తమకు కండువాలు కప్పి పార్టీలో చేరినట్లు చెప్పడం సరైనది కాదని, కడవరకు సిపిఎం తోనే కొనసాగుతామని సుభాష్ నగర్ కాలనీ శాఖ కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కుమారస్వామి, రఘునాథ్ సత్యనారాయణ, రజక సంఘం నాయకులు భాస్కర్ లు అన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, జోన్ కన్వీనర్ బి కుసుమ సభ్యులు కోమల తదితరులు పాల్గొన్నారు..

## అయోధ్య రామయ్య పాదుకలకు భద్రాద్రిలో పూజలు

**ఘనంగా పాదయాత్ర ప్రారంభం**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 1 /అక్షరం న్యూస్ : అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేసేందుకు తయారుచేయించిన వెండి పాదులకు భద్రాద్రి శ్రీ సీతారాముల వారి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ వాసి,అయోధ్య భాగ్యనగర్ సీతారామ ఫౌండేషన్ చల్లా శ్రీనివాస శాస్త్రి రూ . 91 లక్షల విలువైన 16 కేజీల బంగారు పూత పూసిన ఈ వెండిపాదుకలకు విశాఖ శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠాధిపతి శ్రీ రామానంద భారతీస్వామి ఆధ్వర్యంలో భద్రాద్రి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు . భద్రాచలం నుండి అయోధ్య వరకు చల్లా శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నాసిక్ , త్రయంబకేశ్వరం, చిత్రకూట్ ,ప్రయాగ మీదుగా 75 రోజులపాటు సుమరు 2 వేల కిలోమీటర్లు పాదయాత్ర జరగనుందని జనవరి 15వ తేదీన అయోధ్య చేరుకొని 22న అయోధ్య ఆలయంలో ప్రాణ ప్రతిష్ట జరగనుంది. రామనామమే జగత్తుకు మోక్షదాయమని అయోధ్య రామయ్యకు పాదుకా సేవ చేయడం శ్రీనివాసశాస్త్రి పూర్వజన్మ సుకృతమని , ఈ దైవ కార్యక్రమం విజయవంతం కావాలని శ్రీ రామానంద భారతీ స్వామి అభిలాషించారు . తన జీవితాన్ని అయోధ్య రామయ్యకు అంకితమిచ్చానని , గతంలో అయోధ్య రామయ్యకు వెండి ఇటుకలు సమర్పించాని, ఇపుడు పాదుకలు సమర్పించే సేవ దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస శాస్త్రి అన్నారు . వెదురుపాక నుండి యాత్రగా వచ్చిన అయోధ్య పాదుకా సేవకులకు టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గ ఘనంగా స్వాగతం పలికి పాదుకలను శిరసున ధరించి భక్తులతో కలిసి పూజలు నిర్వహించి పాదుకా సేవ చేసారు .

## రాజేంద్రనగర్‌లో బీ.ఆర్.ఎస్ గెలుపుకు కృషి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : రాజేంద్ర నగర్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి ప్రకాష్ గౌడ్ ను నాల్గవ సారి భారీ మెజారిటీ తో గెలవాలని ఆశిస్తూ మణికొండ మున్సిపాలిటీ ఇటింటి ప్రచార యాత్రలో బాగంగా మొదట 1 వార్డు లోని దుర్గ మాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార యాత్ర ప్రారంభించారు. మున్సిపాలిటీ లోని ఒకటవ వార్డు, రెండవ వార్డులో ప్రతి ఇంటికి తిరిగి మున్సిపాలిటీ అభివృద్ధి, బిఆర్ ఎస్ ప్రభుత్వం పనితీరు మరియు మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీ. ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎం.పి.పి తలారి మల్లేష్, అధ్యక్షులు శ్రీరాములు, మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూప రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు బషీర్, రాజేంద్రనగర్ బీ ఆర్ఎస్వి ఇంచార్జ్ శ్రావణ్, లక్ష్మి శ్రీ, సింధు, శివ గంగ, సురేఖ, డాక్టర్ కీర్తి లత, శ్రీకాంత్, కుమార్, ఆరిఫ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోనే కొనసాగుతున్నాం షేర్ అలినగర్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 01(అక్షరం న్యూస్) కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని షేర్ అలీనగర్ బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు కోహెడ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ ను మర్యాదపూర్వకంగా కలిసి తాము అంతా బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నామని ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు... కొందరు ప్రతిపక్షా నాయకులు సోషల్ మీడియాలోని మాపై మేము పార్టీ మారామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు... ఇంకొక్కసారి ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పల్లి గ్రామ సర్పంచ్ తోట భాగ్యలక్ష్మి అంజనేయులు. మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, జిల్లా రైతు మెంబర్ కృష్ణమూర్తి, మండల కో ఆప్షన్ మెంబర్ ఖదీర్, రహీం, మండల యూత్ అధ్యక్షుడు జాలగం శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెబోయిన బిక్షపతి, మైనార్టీ నాయకులు షేక్ కాసిమ్,సైయాద్ సలీమ్, షేక్ ఖాదర్, షేక్ ఖరీఫ్, సైయాద్ గోరేమియా, సైయాద్ మోతి, సైయాద్ కరీం, సర్దార్ సైయాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగంలో సి సి యక్స్ సేవలు అభినందనీయం..

- తడి పోడీ విధానంపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం.!
- వరి సాగు చేసే రైతులందరూ తడి పొడి విధానం పాటిస్తే అధిక దిగుబడి లాభాలు పొందొచ్చు
- సీసీ ఎక్స్ స్టేక్ హెల్డర్స్ సమావేశానికి భారీగా హాజరైన సంగెం రైతులు




వరంగల్, సంగెం, నవంబర్ 01, అక్షరం న్యూస్:

వ్యవసాయ రంగంలో వస్తున్న అధునాతన పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని ఆ దిశగా కృషి చేస్తున్న సిసి ఎక్స్ సేవలు అభినందనీయమని పోతన ఎడ్యుకేషనల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం సంగెం మండలంలోని రైతు వేదికలో సిసిఎక్స్రైతు సమావేశానికి ఆర్ ఏ ఆర్ డాట్ సెంటర్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త నాగభూషణం మరియు రిటైర్డ్ జెడిఎ ఉపేందర్ రెడ్డి, ఏఈఓ సమతా యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి సాగులో అధికంగా సాగు నీరు ఉండడం వల్ల మిథైల్ విష వాయువు ఉత్పత్తి అయి పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిందని, ఈ విశావాయువు ఉత్పత్తిని తగ్గించి వాతావరణ పరిరక్షించేందుకు సీసీ ఎక్స్ సంస్థ వరి సాగు లో తడి పొడి పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు.మరియు ఈ కార్బన్ క్రెడిట్ ద్వారా రైతులకు ఆర్థికంగా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ జి. వెంకట్రెడ్డి, రిటైర్డ్ జేడీఏ- కె ఉపేందర్ రెడ్డి,

సి సి ఎక్స్ కన్సల్టెంట్ చందర్, వరంగల్ జిల్లా కోఆర్డినేటర్: జి దేవేందర్ క్లస్టర్ కోఆర్డినేటర్ ఆర్ రవీందర్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు వేల్పుల అనిల్, మండల రాజు. మాందపురి రాజు, రాజులపాటి మురళి, తదితరులు రైతులు పాల్గొన్నారు.

## మీ గుండెల్లో చోటు కోసం పనిచేస్తున్న...

- గుండాలరాజ్యం పోవాలంటే
- పువ్వు గుర్తుకు ఓటెయ్యాలి.
- సిద్దిపేట బిడ్డలకు కే కొలువుల..?
- దుబ్బాక ప్రజలు పింఛన్ల కోసం ఎదురుచూడన్నా..
- పాల ప్యాకెట్ ముందు కంటే మద్యం సీసా వస్తుంది.
- తెలంగాణ నెంబర్ వన్ మద్యంలో



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 01(అక్షరం న్యూస్)

దుబ్బాక పట్టణం లో బుధవారము ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణం లో మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు గుండా ఇజం మానుకోవాలన్నారు.బిఆర్ఎస్ నాయకులు గుండా రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శించారు.ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేసింది ఎవరో తెలుసుకోకుండా బీజేపీ సోషల్ మీడియా పెద్ది నవీన్ పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు.ప్రజలన్నీ గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెపుతారన్నారు. బిఆర్ఎస్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యం అయితే 10ఏండ్లలో దుబ్బాక ను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. రఘునందన్ రావు గెలిచిన తర్వాత నే దుబ్బాక రూపురేఖలు మారాయన్నారు. మూడేండ్లలోదుబ్బాక లో 100పడకల ఆసుపత్రి ని, డబల్ బెడ్ రూంలని, ఐఓసీ భవనాన్ని కోట్లాడి ప్రారంభించుకున్నమన్నారు.కెసిఆర్ కనీసం తను స్కూల్ ని ప్రారంభించడానికి రాలేదని దుబ్బాక పై కెసిఆర్ కు ఎంత ప్రేముందో అర్థమవుతుందన్నారు. కెసిఆర్ ఇంట్లో నాలుగు కొలువులుంటే ఇంట్ల ఒకటే పింఛన్ ఎలా ఇస్తుర్రో ప్రజలు ప్రశ్నించలన్నారు.బీజేపీ అధికారం లోకి అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను అందజేస్తామన్నారు. దుబ్బాక ప్రజలు ఆశీర్వదించి మరొక్కసారి పువ్వు గుర్తు పై ఓటేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు సుభాష్ రేడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేష్ గౌడ్, మండల అధ్యక్షులు శివప్రసాద్,అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎన్ చారీ, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, సుంకు ప్రవీణ్, బూతు అధ్యక్షులు బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ - బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు జిందం చక్రపాణి




రాజన్న సిరిసిల్ల/ టౌన్/నవంబర్- 1(అక్షరం న్యూస్):

బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో 2023 శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పక్షాన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో, శ్రీపోచమ్మ తల్లి దేవాలయంలో, శ్రీశివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి "గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ " ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ పూజ ప్రచార కార్యక్రమాలలో పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి, మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో కందాల ముమ్మర ప్రచారం...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 1 అక్షరం న్యూస్ :/

ఖమ్మం రూరల్ మండలంలో చిన్న తండా, తాళ్ళేస్ తండా, నడిమి తండా,గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు, పేద బడుగు బలహీన వర్గాల వారికి అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని, మీరు నన్ను ఆశీర్వదించి కారు గుర్తు పైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు. గత ఎన్నికల్లో కూడా నన్ను గెలిపించింది గిరిజన సోదరులే మీ అందరి ఆశీర్వాదాలు నాపై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు జడ్పిటిసి వరప్రసాద్ ఎంపీపీ బెల్లం ఉమా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కి షాక్...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 1 అక్షరం న్యూస్ :/ పాతర్లపాడు ఎంపీటీసీ చీకటి సరస్వతి శ్రీనివాస్ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సరస్వతి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కందలతోనేనాపయనం అని అన్నారు. బెల్లం వేణు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ భరోసా : మాజీ మంత్రి తుమ్మల...

**అరాచక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం : ప్రొఫెసర్ కోదండరాం.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 1 అక్షరం న్యూస్ :/

ఖమ్మం నగరం మమత హాస్పిటల్ రోడ్డు ఇ.ఆర్.ఆర్ రిసార్ట్స్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , ప్రొఫెసర్ కోదండరాం లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు మెరుగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అప్పుడే వారి సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు . ఈ టీఆర్ఎస్ బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ఉద్యమకారులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని వారి జీవితాలకు ఒక అర్థం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఉద్యమకాలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం , 250 గజాల ఇల్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కొరకు పది లక్షల రూపాయల నగదు , రాజకీయాల్లో నామినేటెడ్ పదవులలో 25 శాతం రాయితీ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు . తెలంగాణ ఇచ్చింది శ్రీమతి సోనియా గాంధీ కాబట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చుకుంటే ప్రజల జీవితాలు మారుతాయి అన్నారు . 1969 నుండి తెలంగాణ ఉద్యమ చరిత్రలో జరిగిన పరిణామలను కళ్ళకు కట్టినట్టుగా వివరించారు . ఎన్నో అక్రమాలకు , అవినీతిలకు ఈ ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో పోలీసులు రాజ్యం ఏళు తున్నట్టుగా కనబడుతుందని , కాళేశ్వరం ప్రాజెక్టులో విపరీతమైన అవినీతి , కనీస ప్రమాణాలు పాటించకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా వారి గిన్నిస్ బుక్ రికార్డుల కోసం తక్కువ సమయంలో నిర్మించారని అన్నారు . దానివల్లనే మేడిగడ్డ వద్ద కుంగిపోయినది . ప్రవళిక అనే ఒక నిరుద్యోగి ఈ ప్రభుత్వ అరాచకాలను చూసి పరీక్షల నిర్వహణలో కనబడుతున్న డొల్లతనం చూసి చలించి పోయి ఇక నాకు ఉద్యోగం రాదని తీవ్ర మనస్థాపానికి గురై తనకు తాను ఆత్మహత్య చేసుకుంటే దానిని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రేమవ్యవహారాన్ని అంటగట్టి ఆమె పై మచ్చ వేసి రాజకీయంగా వాడుకునిపబ్బంగడుపుతున్నదన్నారు . ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ , మట్టి గుట్టలను తొవ్వుతూ అక్రమ భూ కబ్జాలకు పాల్పడుతూ దారుణమైన అరాచక పరిపాలన కొనసాగిస్తుంది ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ వాస్తు పిచ్చితో ఉన్న సచివాలయాన్ని తన అధికార బలంతో కూలగొట్టి ఉన్న రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం అవివేకం అన్నారు . ఈ ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలోఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో ఎర్నేని రామారావు , గోపగాని శంకర్రావు , అరవపల్లి విద్యాసాగర్ , అర్వపల్లి సుధాకర్ , గుంతేటీ వీరభద్రం , డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ , పద్మాచారి , సురేందర్ రెడ్డి , జ్యోతి రెడ్డి , గొట్టిముక్కల శ్రీనివాస్ , షేక్ మస్తాన్ , కాంతేశ్వరరావు ,హనుమంతరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , భుక్య రాంబాబు నాయక్ , విజయ్ , మల్లెల రామనాథం , ఐలయ్య , నారాయణ సింగ్ , దాసరి శ్రీనివాస్ , బోడ రమేష్ నాయక్ , చావ రమేష్ నాయక్ , అజ్మీర శివ నాయక్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## వివిధ పార్టీల నాయకులుమాజీ మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్లో చేరిక...



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 1 అక్షరం న్యూస్ :/

ఖమ్మం పట్టణ16 డివిజన్ కొత్తూరు, అగ్రహారం, దంసలాపురం కాలనీలలో, పలువురు బిఆర్ఎస్ తో పాటు వివిధ పార్టీల చెందిన అగ్రనాయకులు, ధంసలాపురం మాజీ సర్పంచ్, మందడపుబ్రహ్మ రెడ్డిపొట్టవెంకటేశ్వర్లు, రామిరెడ్డి మందడపు వెంకటరామిరెడ్డి రాజ వర్ధన్ రెడ్డి పసుపులేటి. పాపయ్య పసుపులేటిశ్రీనుపగిళ్లరాఘవబొడ్డు.ఉపేందర్ ,ఉప్పునాగేశ్వరరావు లకావత్.లచ్చ గారు, గౌస్ వైసిపి పార్టీమాజీపట్టణఅధ్యక్షులు,తుమ్మ. అప్పి రెడ్డి మందడపు గోవిందరెడ్డి పాటు దాదాపు 100 కుటుంబాలు పలు పార్టీలకు చెందిన డివిజన్ కమిటీ సీనియర్ నాయకులు.ధంసలాపురం గ్రామంలో మాజీ మంత్రివర్యులు, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూగతంలో ఈ ప్రాంతానికి నేను ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశాను ఇదంతా మీకు తెలుసు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసిమమ్మల్నిగెలిపించాలని కోరినారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యమని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలు బడుగు బలహీనవర్గాలకు ఉపయోగపడతా యని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీనారాయణ ,జిల్లా పార్టీ అధ్యక్షులు,దుర్గాప్రసాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాధా కిషోర్ పుచ్చకాయలవీరభద్రం సాదు. రమేష్ రెడ్డి , బోడ శ్రావణ్ వడ్డబోయిన నరసింహారావుజంగంభాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారేడులోబొడ్రాయి ప్రతిష్ఠ

### వేడుకలో పాల్గొన్న కందాల....



/ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్ / నవంబర్ 1 అక్షరం న్యూస్ :/

దారేడు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ ఆధ్యాత్మిక వేడుకకు పాలేరు బిఆర్ ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం హాజరైప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ ఆలయం వద్ద గల యాగశాలలో మహా పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అందరూ బాగుండాలని, అంతా శుభం జరగాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మెదరమెట్ల శ్రీనివాసరావు, ప్రభాకర్, జానీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు పరిధిలో బీఆర్ఎస్ కు పెద్ద షాక్

- **దానవాయిగూడెం నుంచి**
- **వంద కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్‌లో చేరిక.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నంబర్ 1 అక్షరం న్యూస్ :/

. పెద్దతండ గ్రామపంచాయతీ నడిమి తండా నుండి పలు కుటుంబాలు చేరిక

అసెంబ్లీ ఎన్నికలసందర్భంలో పాలేరు నియోజకవర్గంలో బీఆర్ ఎస్ కు మళ్లీ పెద్ద షాక్ తగిలింది. 59వ డివిజన్ దానవాయిగూడెంకు చెందిన వంద కుటుంబాల వారు బుధవారం బీఆర్ ఎస్ ను వీడారు. స్థానిక నాయకులు చల్లా కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అందరినీ కలుపుకుపోయే శీనన్నకు మద్దతు ఇచ్చేందుకు భారీగా చేరికలు జరగడం ఆనందకరమని ఆయన అన్నారు. భారీ మెజారిటీ తో గెలిపించుకుందా%శీ% అని, సమస్యలు పరిష్కరించుకుందాం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, లో చేరిన వారిలో గంగిసరప కొండలు, పల్లపు ఉపేందర్, ఐతబోయిన శ్రీను, కన్నం బాలకృష్ణ, పడిశాల రాజేష్, బొడ్డు రామారావు, ఇమామ్ సాబ్, వంద్ర పుల్లయ్య, వంశీ, అయితగాని రాఘవ, గోగుల నాగేశ్వరరావు, పుల్లయ్య, సతీష్, చిర్రా ఉపేందర్, తేనె రాంబాబు, బుర్ర వెంకటేష్, బొడ్డు నాగరాజు, వంశీ, నరసింహ, పల్లపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నడిమి తండా గ్రామం చెందిన అజ్మీర అశోక్ నాయక్, దరావత్ నారాయణ ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో పలువురు చేరారు. చేరిన వారిలో భూక్యా సర్వర్ సింగ్, ధరావత్ బాలు(వెంకటేశ్వర్లు), ధరావత్ సునీల్ కుమార్, భూక్యా రాజేష్, బానోత్ శంకర్, బానోత్ అవినాష్, బానోత్ సాయి, భూక్యా కళ్యాణ్, గుగులోత్ శ్యామ్, కేలోత్ సాయి, బోడ పవన్, బానోత్ చరణ్, జాటోత్ చక్రి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరు నిస్వార్థంగా పని చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య**



**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 01/అక్షరం న్యూస్ :-**

మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్య క్షులు వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ అధికారికంగా విడుదల చేసిన నియామకాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పార్టీ కార్యాలయం లో నియామక పత్రాలను అందజేశారు, నియా మక పత్రాలను అందు కున్న వారిలో యువ నాయకులకు గొప్ప చోటు దక్కింది, వివరాలు ఇలా ఉన్నా యి,ఓబీసీ మహ బూబా బాద్ జిల్లా జనరల్ సెక్ర టరీ గా వల్లెపు రంజిత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రె టరీగా నోముల ప్రశాంత్, మం డల సోషల్ మీడియా ఇంచార్జ్ కందుల సందీప్ లను నియామ కం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలిపారు,ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేర కు మహ బూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారికంగా విడుదల చేశారు, నియామక పత్రాలు అందుకున్న వారు మాట్లాడు తూ మాపై నమ్మ కంతో కాంగ్రెస్ పార్టీలో మాకు సముచితస్థానం కల్పించిన ఎమ్మెల్యే సీతక్కకు జిల్లా అధ్య క్షులు భరత్ చంద ర్ రెడ్డికి కొత్త గూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్య వర్గానికి కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధుల కు కృతజ్ఞతలు తెలుపారు,కాం గ్రెస్ పార్టీ అభి వృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు,కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ప్రతి కార్యక ర్తకు ఎక్కడ ఉన్న పదవులు దక్కుతయాని పార్టీ వారంద రినీ గుర్తిస్తుందని ప్రతి ఒక్కరు నిస్వార్థంగా కాంగ్రె స్ పార్టీకోసం పనిచేయాలని వజ్జ సారయ్య పిలుపునిచ్చా రు.ఈ కార్య క్రమంలో టిపిసిసి నాయకులు చల్లా నారాయణ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రూప్ సింగ్, కొత్తగూ డ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు సుంక ర బోయిన మొగిలి,కిసాన్ సర్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్,కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, కొత్త గూడ ఎంపీటీసీ హలావత్ సాలుకి సురేష్.కొత్తగూడ కాంగ్రె స్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈర్యనాయక్,పిఎసిఎస్ డైరెక్టర్ బోనగిరి యాకయ్య,మిరియాల ఐలయ్య, ఉప సర్పంచ్ సోలెం వెంకన్న, మండల నాయకులు తదితరు లు పాల్గొన్నారు.



# అభివృద్ధి పరిచాను కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించాలి : ఎమ్మెల్యే షిండే

మద్నూర్ / నవంబర్ 01(అక్షరం న్యూస్ – కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలంలోని మీర్జాపూర్, హండే కేలూరు, చిన్న శక్కర్గ, పెద్ద శక్కర్గ, గోజెగావ్, సోనాలా గ్రామాలలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. బుధవారం రోజున మీర్జాపూర్ గ్రామంలోని ప్రసిద్ధమైన ఆంజనేయ స్వామి యొక్క ఆశీర్వాదలు తీస్కొని ఎన్నికల ప్రచారం లో షిండే నిమగ్నమ్మావ్వడం జరిగింది. గ్రామ గ్రామాన ఎమ్మెల్యే షిండే కు స్వాగతలు పలుకుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. చిన్న శక్కర్గ గ్రామంలో సర్పంచ్ గఫ్ఫార్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ధూమ్ – ధామ్ తో బ్యాండు బాజా తో గ్రామంలోని పలు విధుల గుండా తిరుగుతూ ప్రచార రథం నడిపించడం జరిగింది. ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ బి. ఆర్. ఎస్. పేద ప్రజలకు ఒక వరం అని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక గ్రామాలు అభివృద్ధి చెండటం జరిగిందని తెలిపారు. నూతన రోడ్ల వ్యవస్థ తో గ్రామాలకు రాకపోకలకు గ్రామ ప్రజలకు సౌలభ్యం కలుగడం జరిగిందని తెలిపారు. మూడు పర్యలుగా మీ యొక్క ఆశీర్వాదంతో మీ యొక్క అమూల్యమైన ఓటుతో నన్ను గెల్పించి సహాకారం అందించడం జీవితంలో మీ యొక్క రుణాన్ని మార్వాను అని తెలియజేశారు. రాబోయే నవంబర్ 30న మీ అమూల్యమైన ఓటు మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి నా గెలుపుకు జీవం పోయాలని కోరారు. రాష్ట్రంలో బి. ఆర్. ఎస్. పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు అవసరమగు గ్యాస్ సిలిండర్ కేవలం 400 (నాలుగు వందల) రూపాయలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అనేక సంక్షేమ పథకాలు , పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలలో చాలా వరకు పేద ప్రజలు ఉండటం జరుగుతుంది . వారి కుటుంబ పోషణ , పిల్లల యొక్క చదువు , ఆర్థిక సోమత లేకపోవడం తో అప్పుల పాలు కావడం జరుగుతుందని తెలిపారు. మీ యొక్క ఆశీర్వాదం తో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తేయ్ అలాంటి పేద కుటుంబాలకు కూడా పెన్షన్ మంజూరు చేసి ఆర్థిక రూపంలో వారి జీవనవిదానికి , కుటుంబ పోషణ కు ఈ సంక్షేమ పథకంతో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. నేను మీ వాన్ని సదా మీ సేవలాల్లో ఉండి పార్టీ పరంగా సేవాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఒక సుగ్గి చేయడానికి కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ నాయకులు వచ్చి లేనిపోని హామీలు ఇచ్చి వెళ్లడం జరుగుతుందని తెలిపారు మా బి. ఆర్. ఎస్. పార్టీ పేద ప్రజల పార్టీ, నిత్యం ప్రజల కోసం వారి సంక్షేమం కొరకు పాటుపడే పార్టీ అని కొనియాడారు.గ్రామాల అభివృద్ధి కి, ప్రజలకు సౌకర్యాలు , సదుపాయాలు కలుగే విధంగా ప్రజలు కొరకునే పాలన అందించడం జరిగిందని తెలిపారు. గోజెగావ్ గ్రామంలో పార్టీ కార్యకర్తలకు భోజనాల వసతి కల్పించి జహీరాబాద్ ఎంపీ బి.బి పాటిల్ యొక్క జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే షిండే , ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్ తో కలిసి కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు కేక్ తినపించి ఎంపీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారం లో షిండే జోరు కొనసాగుతుంది . గ్రామ గ్రామాన ప్రజలు స్వచ్ఛందంగా స్వాగతలు పలుకుతూ ఎన్నికల ప్రచారంలో మేము మీకు తోడు ఉన్నాం కారు గుర్తుకే మన ఓటు అని, ఎమ్మెల్యే హన్మంత్ షిండే నాయకత్వం వర్ధిల్లాలి అనుకుంటూ నినాదనలు చేయడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ఎమ్మెల్యే హన్మంత్ షిండే , పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ధరస్వార్ సురేష్, మధుకర్ పాటిల్, ఉపాధ్యక్షులు గఫ్ఫార్ పటేల్, ఉప సర్పంచ్ విట్టల్,సూసైటీ చైర్మన్లు శ్రీనివాస్ పటేల్, రామ్ పటేల్, మాజీ సూసైటీ చైర్మన్లు పండిత్ రావు పటేల్, పాకాల్వార్ విజయ్ కుమార్, రచ్చ కుషాల్, సర్పంచులు చాంద్ పటేల్, బాబు పటేల్, శాంతేశ్వర్ , ఎంపీటీసీలు సాయిలు, విజయ్, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పొంగులేటి మాధురికి ముజ్జుగూడెం లో ఘన స్వాగతం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 1 / అక్షరం న్యూస్ :/**

పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి మాధురి నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో గడపగడపకు ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన మాధురికి కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి అభిమానులు కోలాటాలు, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతూ ఆమె హస్తం గుర్తుకు ఓటేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఇందిరమ్మ రాజ్యమని, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.




# 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్ల స్వీకరణ

- **ఈ నెల 5వ ఆదివారం ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోబడవు...**
- **నామినేషన్లు వివరాలను క్రమం తప్పక రిజిష్టరులో నామినేషన్లు దాఖలు తేదీ, సమయం తప్పని సరిగా నమోదు చేయాలి ...**
- **నామినేషన్ ప్రక్రియపై అవగాహన, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో హెల్ప్ డెస్కు ఏర్పాటు ...**

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/నవంబర్1/అక్షరంన్యూస్ :

ఈ నెల 3వ తేదీ నుంచి జరుగనున్న నామినేషన్ల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో నామినేషన్ల ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరించాలని చెప్పారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు స్వీకరించబడవని చెప్పారు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు వస్తే టోకెన్లు జారీ చేసి క్రమసంఖ్య ప్రకారం నామినేషన్లు స్వీకరించాలని చెప్పారు. ముహూర్తాలు బావున్నాయని ఆ రోజుల్లో అధికసంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. నామినేషన్ ప్రక్రియపై అవగాహన, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని చెప్పారు. నామినేషన్లు ప్రక్రియకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ. తప్పక పాటించాలని చెప్పారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు మరో నలుగురు వ్యక్తులను, మూడు వాహనాలను మాత్రమే అనుమతిస్తారని చెప్పారు. ఆన్లైన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉన్నదని, జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేల డిపాజిట్ ఉంటుందని, రిజర్వుడు అభ్యర్థులకు 5 వేల రూపాయలు డిపాజిట్ ఉంటుందని, రిజర్వుడు అభ్యర్థులు కుల ధృవీకరణ అందచేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ ఓటు ఉన్నా అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం ఉందని, అయితే బలపరిచే వ్యక్తులు ఆ నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయా మండలాల తహసిల్దారుల ద్వారా పొందిన ధృవీకరణ అందచేయాలని చెప్పారు. నామినేషన్లో అసంపూర్తిగా ఉన్న అంశాలపై ఆర్వో నోటీసులు జారీ చేయాలన్నారు. నామినేషన్లు వివరాలను క్రమం తప్పక రిజిష్టరులో నామినేషన్లు దాఖలు తేదీ, సమయం తప్పని సరిగా నమోదులు చేయాలని తెలిపారు. ఆర్టీ కార్యాలయాల్లో ఓటరు జాబితా, చెల్లిస్టు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఆర్ ఓ నిషిత పరిశీలన తదుపరి నామినేషన్ పత్రాలపై ధృవీకరణ చేయాలని చెప్పారు. ప్రతి రోజు నామినేషన్లు దాఖలు పై ఆర్ ఓ లు నివేదికలు అందచేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నయంగా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరణ ఉంటుందని, ఈ నెల 5వ ఆదివారం ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోరని తెలిపారు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు వచ్చినట్లయితే టోకెన్లు జారీ చేసి క్రమసంఖ్య ప్రకారం నామినేషన్లు తీసుకోవాలన్నారు. ముహూర్తాలు బావున్న రోజుల్లో నామినేషన్లు వేసేందుకు అధికసంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న నామినేషన్లపై అభ్యర్థులకు ఆర్వో నోటీ సులు జారీ చేయాలని చెప్పారు. సాధారణ అభ్యర్థులకు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వివరాలను ప్రతి రోజు నోటీసు బోర్డులో పెట్టాలని చెప్పారు. అనంతరం నామినేషన్ పత్రాలు పూర్తింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజకర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, కార్తిక్, మంగీలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, డిటి రంగప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్నీ లీలా మోహన్ రావు జ్ఞాపకార్థం వనవాసి కళ్యాణ పరిషత్‌కు బియ్యం వితరణ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబరు 1- వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు ఈర్నీ లీలా మోహన్ రావు కుటుంబం సభ్యులు ముందు నుంచి వస్తు రూపేణా ధన రూపేణా సహాయ సహకారాలు అందజేస్తున్నారు. అక్టోబర్ 13 ఈర్నీ లీలా మోహన్ రావు (జయంతి మరియు వర్ధంతి) సందర్భంగా వారి జ్ఞాపకార్థం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు కు వారి సతీమణి వెంకటరమణ అరక్వింటా బియ్యం విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాట్లు మరియు స్వీట్లు పండ్లను బిస్కెట్స్ నోట్స్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమారైలు అల్లుల్లు వానపల్లి ప్రభు భాస్కర్ జ్యోతి శివరంజని తంగేటి అశోక్ కుమార్ పూర్ణ చంద్రిక చెంగాడి శరత్ కుమార్ కళ్యాణి మరియు మనుమల్లు మనుమరాల్లు. గౌతమ్ లోహిత వైష్ణవి వేదశ్రీ శ్రీవీశ్వేష్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన అభినందనలు తెలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609